


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 81 | వెల : 4 | గురువారం 06 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

## నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..

### నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి5:** నాడు బీఆర్ఎస్ చేసిన అప్పు లపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాల ంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసా యానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్దాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు



అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వ రాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడా వుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభు త్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు..

గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏం టి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

# అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

### కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

**హైదరాబాద్,మార్చి5:** పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విష యాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు



నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.

## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

# బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం

### - బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న



**హైదరాబాద్,మార్చి5:** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లా డు తూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చే యించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు.

# బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

## ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు

### : మంత్రి సీతక్క ఆగ్రహం

**హైదరాబాద్,మార్చి5:** ఎఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమ ర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీతో పొల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్య ంతరాలు ఉంటే శాసనసన మండలిలో మాట్లా డాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని



మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరు గుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీపీసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు.

# అమెరికాలో మరో తెలుగు విద్యార్థి బలి

### దుండగుడి కాల్పుల్లో మరణించిన ప్రవీణ్

**రంగారెడ్డి,మార్చి5:** ఉన్నత చదువుల కోసం అగ్ర రాజ్యం అమెరికా వెళ్లిన మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిం దట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హోటల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు.

# నాడు అడ్డుకొని.. నేడు ఫొటోలకు ఫోజులు

## కాంగ్రెస్‌కు చేతకాని తనంతో రైతులకు నీటి కష్టాలు

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి5:** కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్నారని విమర్శిం చారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.



కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూప కల్పన చేశారని పేర్కొన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు.

## వచ్చే నెల నుంచి భారత్‌పై

# సుంకాలు విధింపు

### కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్,మార్చి5:** వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. తాజాగా ట్రంప్ కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు. దాదాపు గంట 40 నిమిషాల పాటు ట్రంప్ ప్రసంగించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ సెషన్‌లో ప్రసంగించడం ఇదే తొలిసారి. ఈ సెషన్‌లో భారత్, చైనా, కెనడా దేశాలపై సుంకాలు విధిం చ నున్నట్లు స్పష్టం చేశారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి అమలుల ోకి రానున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కొన్ని దశాబ్దాలుగా అమెరికాపై కొన్ని దేశాలు అధిక సుంకాలు విధిస్తున్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నాయి.





### అహంకారానికి నిలువెత్తు రూపం జగన్

## జగన్ విమర్శలపై కౌంటర్ ఇచ్చిన మంత్రి లోకేశ్

**అమరావతి,మార్చి5:** అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని అబద్దాలు చెబితే ప్రజలు నమ్మరని అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లా డితే నిజాలంటే మేమూ చెబుతామని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నా రని మండిపడ్డారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని వ్యాఖ్యానించారు.

# లెక్కలు తప్ప...అన్నింటా సున్నాలే

## బడ్జెట్‌పై నిలదీసిని వైకాపా అధినేత జగన్

**అమరావతి,మార్చి5:** కూటమి ప్రభుత్వ పాల నలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్ర బాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతు న్న మాటలు వినడం లేదు. అందుకే మీడి యా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయు డు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకొర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోం దని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు



సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యో గాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమా ధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మ స్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయి చింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు.

# ఎపిని ఆర్థికంగా గట్టెక్కించండి

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు చంద్రబాబు వినతి

### హోంమంత్రి అమిత్ షా, గడ్కరీలతో భేటీ

**న్యూఢిల్లీ,మార్చి5:** ఎపిని ఆర్థికంగా ఆదుకునేం దుకు ఇతోధికంగా నిధులు అందించాలని కేం ద్రానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నవి ంచారు. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలాసీ తారామ న్ తో చర్చించారు. ఢిల్లీ పర్యటనలో భాగ ంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. మధ్యాహ్నం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి.. అరకు కాఫీతో పాటు ఓ జ్ఞాపికను అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామో ్మహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్.. అమిత్ షాతో సమా వేశమై వివిధ అంశాలపై దాదాపు గంట పాటు చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిశారు. చంద్రబాబు





తో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా నిర్మలా సీతారామన్‌ను కలిసి.. రాష్ట్ర బ్జడెట్ ప్రతులను ఆమెకు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రైతుల కన్నీటీ ఉసురు కేటీఆర్ కు తగులుతుంది మండల కాంగ్రెస్ అధ్యక్షులు : ప్రవీణ్ జె టోనీ



**తంగాళ్ళపల్లి మార్చి 5:** రైతుల కన్నీటీ ఉసురు కేటీఆర్ కు తగులుతుంది రైతులపై కపట ప్రేమమీ పాలనలో సిద్దిపేటలో ఎండని చెరువు లేదు, సిరిసిల్లలో నిండిన చెరువు లేదుచిత్త శుద్ధి ఉంటే కేటీఆర్ చర్చ కు రావాలి. గత ప్రభుత్వ పాపాలను ఎండగట్టిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు : ప్రవీణ్ జె టోనీ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నాయకులు సిరిసిల్ల రైతాంగంపై మోసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్ స్థానికుడు కాదు కాబట్టే ఈ దుస్థితిఅధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. తంగళ్ళపల్లి మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా కాల్వలు నిర్మించిన దాఖలాలు లేవు,9వ ప్యాకేజీ పదవ ప్యాకేజీ ను నిర్వీర్యం చేసి స్థానిక రైతుల పోట్టగొట్టిన కేటీఆర్ పబ్లిసిటీ కోసమే పరామర్శలు అధికారంలో ఉన్నప్పుడు చేత కాక అహంకారతో రైతులను పట్టించు కోలేదు. హరీష్‌రావు నియోజకవర్గం కు కేసీఆర్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో నిటీ తరలింపు, కేటీఆర్ గారి చేత గాని తనానికి నిదర్శనంకేటీఆర్ గారి మెప్పుకోసమే ఇక్కడి ప్రాంత ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న టిఆర్ ఎస్ నాయకులు శరం లేని ఆగయ్య భూముల కబ్జా,చెరువు భూమి కబ్జా నిజం కాదా నీటి కాలువల కోసం చేసిన భూసేకరణలో రైతులకు డబ్బులు ఎగ్గొట్టింది నిజం కదా కేటీఆర్ రైతులను బేడీలతో జైలుకు పంపింది మీ ప్రభుత్వం, ఇది నిజం కాదా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఏరోజైనా పరామర్శించావా కేటీఆర్ జిల్లా ఉద్యమంలో మీ ముడ్డి పగిలింది మర్చిపో యావా ఆగయ్యాకేటీఆర్ మెప్పుకోసం చెం చాగిరి చేయడం మానుకో మీ గురించి నిజాలు మాట్లాడితే తట్టుకోలేరు.కేటీఆర్ గారి 10 సంవత్సరాల పాలనలో చేతగాని పని,విట్టల పూర్ రైతులతో మాట్లాడి ఎల్ ఎం 3 ద్వారా నష్ట పోయిన వారికి కెకె మహేందర్ రెడ్డి గారు నష్టపరిహారం గురించి మాట్లాడి,రైతులను ఒప్పించి పర్మనెంట్ గా కాల్వ తీసి దాచారం ,చినలింగపూర్ మీదుగా నరసింహుల పల్లె బాలమాలపల్లె గ్రామాల రైతులకు అండగా ఉన్నాడు.రైతులను తప్పుదోవ పట్టిస్తే ఊరు కునేది లేదని హెచ్చరించిన నాయ కులు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నెరల్ల నరసింహం గౌడ్,డైరెక్టర్లు ,జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు

# ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబనికి ఇందిరమ్మ ఇల్లు

**ఇందిరమ్మ మోడల్ ఇల్లును జనం తిరిగే ప్రదేశంలో నిర్మించాలిప్రభుత్వ ప్రతిష్టతకు భంగం కలిగించద్దుచిన్నకోడూరు తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతి పత్రమండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్**



**సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మిస్తున్న ప్రదేశాన్ని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండల కార్యకర్తల తో కలిసి సందర్శించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ మాడల్ ఇల్లును ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణం లో వున్నా వున్నా %అనెజూ% భవనము పక్కన ఇరుకుగా వున్నా ప్రదేశం లో తూ తూ మంత్రంగా నిర్మించి చేతులు దులుపుకొని ప్రభుత్వనికి చెడ్డపేరు తీసుకురావద్దని అధికారులకు తెలియజేసారు అంతేకాకుండా అట్టి ఇరుకుగా వున్నా ప్రదేశం లో నిర్మాణం చేపట్టవద్దని వెంటనే జనం తిరిగే ప్రదేశం లో ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు పక్కన విశాలంగా వున్నా ప్రభుత్వ భూమి లో నిర్మాణం చేపట్టాలని అందుకోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహసీల్దార్ హరీ కిరణ్ గారికి మరియు నిర్మణం సక్రమంగా జరిగేలా చూడలని ఎంపీడీఓ జనర్దన్ కు వినతిపత్రం అందజేశరు కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వినర్ కొమ్ము ప్రశాంత్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి



భూపతి రెడ్డి, ఫిషెర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్.నాయకులు నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు, పెరబోయిన కనకరాజు, కొమ్ము ఎల్లయ్య, ఇరుమల ఎల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీమ్.

**రాజన్న సిరిసిల్ల మార్చి5:** జిల్లాలోని విద్యాసంస్థలలో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు. గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు,05 పెట్టి కేసులు నమోదు.వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 పిర్యాదు చేయండి.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్., గారు.జిల్లాలో మహిళల ,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవ గాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగు తుంది.గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థిని, మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 03 కేసులు,05 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విద్యార్థినులు,



మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలుఅపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాధ్య మాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కెన ల్కెంగిక వేధిం పులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధిం పులకు గురౌవుతున్న మహిళలు, విద్యా ర్థినులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచిం చారు. ఎవరైనా ఆకతయులు మహిళ లను,యువ తులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థలల్లో ఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవ హేలనగా మాట్లాడిన ఉద్దేశ పూర్వకంగా వెంబడి ంచిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపారు.జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య మృతి

**నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 05.** కొత్తగూడెం సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ భావన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య (55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమంకోసం మొండయ్య యెనలేని కృషి చేశారని, అయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో పాలుగోన్నా నాయకులు గుంటీఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల



హక్కులు, సంక్షేమంకోసం మొండయ్య యెనలేని కృషి చేశారని, అయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. రాజయ్య, లాల్ మియా, చాతిరి రమణయ్య, పితాని జయ ప్రకాష్, బైరి శ్యామ్ నారాయణ, ఎరుకొండ రమేష్, అనుమాల రాజు, అనుమాల రవి,సంకినేని నర్సింహా,అల్లిక వీరయ్య, దాసారపు శివ, రావూరి వెంకట్రావు, సూరం రాము, చెక్క కోటేశ్వర రావు, గుంటీ మల్లయ్య, పాలకుర్తి సుబ్బారావు, తాటిపర్తి ఆనందరావు, బొద్దుల ఉమా శంకర్, కొరదాల వెంకట్రావు, మాదాసు చంటి, రహీమ్ (రామ్ )మీడిదొడ్డి చిరంజీవి, బియ్యాని లక్ష్మి నారాయణ, ముత్యాల చందర్, దాసరి శ్రీను, దాసరి సత్యం, గోపాల్, బాబురావు, కొప్పర్తి దాసు తదితరులు వున్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రి ని కలిసిన టీపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం

**సిద్దిపేట జిల్లా** సిద్ధిపేట ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు టీపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం.. ఈ సందర్భంగా దరిపల్లి చంద్రం మాట్లాడుతూ..సిద్ధిపేట నియో జకవర్గంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నియోజకవ ర్గంలో పెండింగ్ లో ఉన్న పనులకు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తించి తగిన న్యాయం చేస్తుందని చెప్పారని. పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని



ముందుకు పోవాలని పలు సూచనలు చేశారని



చంద్రం అన్నారు..

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్

**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుపరీక్షా కేంద్రాల వద్ద 163 -2023 అమలు**

**సిద్దిపేట జిల్లా** సిద్ధిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ఎన్సాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, మరియు జూనియర్ కాలేజ్, బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమ యంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇ న్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసు దేవరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







# మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోంది

**మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తోందిపూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాలం వెళ్లదీస్తోన్న కాంగ్రెస్ మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలంమహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలికొత్తగూడెం మున్సిపల్ మాజీ చ్కెర్‌పర్సన్ కాపుసీతాలక్ష్మికొత్తగూడెం**



**భద్రాద్రికొత్తగూడెం మార్చి05.** కొత్తగూడెం మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తోందని, పూటకో మాట.గంటకో మంత్రి ప్రకటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోన్నదని, మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలమెక్కిందని, మహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చ్కెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలతో కలిసి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చ్కెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ..మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంతో పాటు 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం వంటి హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత 'పోస్టు కార్డు ఉద్యమాన్ని' ప్రారంభించారని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సోనియా గాంధీ కి పంపించనున్నారని , ఇదే రీతిలో భద్రాద్రి కొత్తగూడెంలోని మహిళా లోకాన్ని ఏకం చేసి సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపిస్తామని హెచ్చరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు నేడు అమలు చేస్తున్న పథకాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు..? అని అన్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారని, వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని, మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందన్నారు. ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాలని, మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో మహిళా శక్తిని ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, సరేందర్, ఖాజాభక్ష్, షరీఫ్, లావుడ్యా సత్యనారాయణ, జి.శ్రీనివాస్, షమ్మీ, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, మద్దెల సుధీర్,మధు,సురేందర్,శ్రీను రాజారాణి, భారతి, రాజమ్మ, రాణి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ కాంగ్రెస్ ఆదివాసి నాయకులు పోదెం వీరయ్యకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలో స్థానం కల్పించి ఆయన శిరకాల కోరికను నెరవేరెచ్చే బాధ్యత ఏ ఐ సి సి కమిటీ పై ఉంది. పాయం.

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 05.** కొత్తగూడెం పోదెం వీరయ్య గత 50 సంవత్సరాలు నుంచి ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఎటువంటి వసతులు లేని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జన్మించి కాంగ్రెస్ పార్టీ హవ భావాలకు లోనై కనీస వసతులు లేని గ్రామాలలో పుట్టి పెరిగి అదే స్ఫూర్తితో విద్యాభ్యాసం చేసి కాంగ్రెస్ పార్టీకి బద్ధుడై 60 సంవత్సరాల నుండి విద్యార్థి దశ నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీగా ఎన్నో సమస్యలను ఎదు రెడ్డి అంచలంచెలుగా ఎదిగి ములుగు నియోజకవర్గంలోరెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై పార్టీని దిక్కరించకుండా భద్రాచలం ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా జీవితంలో చిరస్మరరమైన స్థానాన్ని సంపాదించుకున్నాడు ప్రజాభిమానం పొందిన ఏకైక్ వ్యక్తి గా రాష్ట్ర క్యాబినెట్లో మంత్రిగా స్థానం కల్పించి వారి చివరి కోరికని ఏఐసీసీ గమనించి వారి సేవలు కాంగ్రెస్ పార్టీ సద్వినియోగం చేసుకొని గిరిజన ప్రాంతంలో ఆదివాసులకు వారి యొక్క చివరి కోరికలు ప్రతి ఇంటికి చేరే విధంగా వారికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే వారి యొక్క మొదటి నుంచి నమ్ముకున్న సిద్ధాంతాన్ని నిగూఢంగా ఉంది ఇటువంటి కోరికను నెరవేర్చె ఇటువంటి కోరికలు నెరవేర్చే అవకాశం గత సుదీర్ఘకాలం తర్వాత ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది రేవంత్ రెడ్డి గారి



ప్రభుత్వంలో అనూహ్యంగా భద్రాచలం నియోజవర్గం నుంచి ఓటమి పాలై నిత్యం జీవన జీవితంతో జనాలతోటి మమేకమై ములుగు జిల్లా నుండి భద్రాచలం నుంచి ఎన్నో సమస్యలు తీర్చుకుంటూ ములుగు భద్రాచలం నియోజకవర్గాలలోఅన్ని సమస్యలు నెరవేర్చుకుంటూ నేటి వరకు కాంగ్రెస్ పార్టీగా ఎన్నో సమస్యలను ఎదు రెడ్డి అంచలంచెలుగా ఎదిగి ములుగు నియోజకవర్గంలోరెండుసార్లు ఎమ్మె ల్యేగా ఎన్నికై పార్టీని దిక్కరించకుండా భద్రా చలం ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా జీవితంలో జనాల్లో మమేకమై పోతున్న గొప్ప మహనీయుడు మహాశక్తి జై జగత్ శక్తి జై జగత్ అటువంటి వ్యక్తిని వారి చిరకాల కోరిక మంత్రిగా చేయాలనేది చిరకాల కోరిక అదే కాకుండా ప్రజాసంఘాల డిమాండ్ ఆదేవిధంగా కొనసాగుతూ ఉంది ప్రజలకు దగ్గర ఉన్న మనిషిని క్యాబినెట్ ర్యాంకు ఇచ్చి ప్రజలకు దగ్గరున్న ఇచ్చి ప్రజలకు సేవ చేసే భాగ్యం వారికి కల్పించాలని ఈ విషయంలో ఎటువంటి రాజకీయంగా తారతమ్య భేదాలు లేకుండా విభేదాలు లేకుండా అందరూ ఏకతాటిపై వచ్చి పదవి ఇచ్చి పదవి వీరయ్య గారికి గారికి మంత్రి పదవి మంత్రి కల్పిస్తే వారు అతని యొక్క శక్తిని మించి సహాయ సహకారాలు చేస్తారని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

## ఏపీలో డ్వాక్రా మహిళలకు సర్కార్ తీపికబురు!




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఏపీ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు 5 శాతం వడ్డీతో రూ.లక్ష రుణం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. పిల్లల చదువులు, వివాహాలు, ఇత ర అవసరాల కోసం వీటిని అందించనుంది. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించిన మార్గ దర్శకాలకు సీఎంవో ఆమోదం తెలిపింది. ఈ పథకం కోసం ఏటా రూ.1,000 కోట్లు ఖర్చవ్వ తుందని అధికారులు అంచనా వేశారు. మహిళా దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం.

## ఆధార్ కార్డు వెరిఫికేషన్ నిబంధనల మార్పు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఆధార్ కార్డు వెరిఫికేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పెద్ద మార్పు చేసింది. ప్రైవేట్ కంపెనీలు మొబైల్ యాప్లకు ఆధార్ ఆధారిత ముఖ ప్రామాణీకరణను జోడించడానికి ప్రభు త్వం అనుమతించింది. దీనికోసం స్విక్ .మేటీ .గవర్నమెంట్ .ఇన్ అనే పోర్టల్ను ప్రారంభించింది.ఈ మార్పుతో పౌరులకు హెల్త్, ఈ-కామర్స్, ఎడ్యుకేషన్, క్రెడిట్ రేటింగ్ సేవలు మరింత సులభతరమవుతాయి. అలాగే కార్డుహోల్డర్లు తమ బయోమెట్రిక్ వివరాలను లాక్, అన్లాక్ చేసుకునే సదుపాయాన్ని కూడా కల్పించింది.

## బయటపడ్డ పురాతన దేవుళ్ళ విగ్రహాలు



**న్యూస్9పల్నాడుజిల్లాప్రతినిధి:-** పల్నాడు జిల్లా౦ త్తెనపల్లి నియోజకవర్గం,జి ముప్పాళ్ల గ్రామంలో మసీదు పక్కన బయటపడ్డ పురాతన దేవుళ్ల విగ్రహాలు విగ్రహాలను తీసి ముప్పాళ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో పునఃప్రతిష్ట చేయనున్నట్లు ముప్పాళ్ల ఆచార్యులు నారాయణం కిషోర్ బాబు తెలిపారు.

## రోడ్డు ప్రమాణంలో కూలీలకి గాయాలు

### కూలీల ట్రాక్టర్ ని ఢీకొట్టిన లారీ



**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-**రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన ఘటన కారంపూడి మండలం, నరమలపాడు వద్ద బుధవారం ఉదయం చోటుచేసుకుంది. పూర్తి వివరాలోకి వెళ్తే.. కారంపూడి మండలం, మిరియాల గ్రామం నుండి నరమాలపాడు గ్రామానికి మిర్చి కోతకు వెళ్తున్న ట్రాక్టర్లు ను నరమాలపాడు శివారులో అమరావతి నుండి ఇసుకల్లోడుతో వస్తున్న లారీ, ట్రాక్టర్ ను వెనుక భాగంలో ఢీకొట్టడంతో.వెనక కూర్చున్న పదిమందికి బాగా గాయాలు కావడంతో కొంతమందిని గురజాల హాస్పిటల్ కు, కొంతమందిని నరసరావుపేట హాస్పిటల్ కు తరలించారు. కొంతమంది చిన్న గాయాలతో బయటపడ్డారు.

## కుంచపర్తి లాకులను పరిశీలించిన శాసన సభ్యులు

### కొలికిపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటలోని రెండు మండలాల పరిధిలో ఉన్న రైతుల నీటి సమస్యలను పరిష్కరించేందుకు కుంచపర్తి లాకులను పరిశీలించి లాకుల నుండి నీరు వదలక పోవటం ప్రత్యక్షంగా చూసిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి విసన్నపేట మండలాలకు నీరు అందక ఎండిపోతున్న పొలాలకి నీలు వదలాల్సిందిగా సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలుస్తోంది,నిన్నటి రోజున సత్తుపల్లి గౌరవ శాసన సభ్యులు వారితో మన తిరువూరు నియోజకవర్గ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గారు మాట్లాడి నీరు వదలవలసినదిగా కోరిన విషయం తెలిసిందే నీరు లేక 2 మండలాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు ఇప్పటి వరకు నీరు వదల లేదు నీరు ఎలాగైనా ఈ రోజు వదలాలని శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ రోజు మధ్యాహ్నం 03:30 గం"లకు వేంసూర్ మండలం కుంచపర్తి లాకుల వద్దకు వచ్చి స్వయంగా పరిశీలించి త్వరిత గతిన రైతులకు న్యాయం చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమానికి రెండు మండలాల రైతులు నాయకులు అందరూ పెద్ద సంఖ్యలో కుంచపర్తి లాకులు వద్దకు రావటం జరిగింది

## ఒడితల గ్రామంలోబద్ది పోచమ్మ తల్లి ప్రతిష్టాపన బోనాల జాతర



**చిట్యాల మార్చి 5 :** ఒడితల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో, వేణుగోపాల స్వామి దేవస్థానంలో ధ్వజస్థంభాల ప్రతిష్టాపన మరియు బద్ది పోచమ్మ తల్లి ప్రతిష్టాపనను ఆలయ కమిటీ మరియు చిన్న పెద్దా అందరూ యువతి, యువకులు భుజాలపై వేసు కొని భవిష్యత్ యువ తరాలకి దేవాలయాలు ఉపయోగపడే విధంగా ఈ కార్య క్రమంలో అందరూ పాలు పంచుకొని విజయవతం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొన్నారు

# చంద్రబాబు సమన్యాయం, రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలే

**నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నడు, నేడు నీటిని అక్రమంగా తరలించే యత్నం చేస్తున్నడుతెలంగాణకు అన్యాయంచేయడంలోచంద్రబాబైనా, జగన్ అయినా ఇద్దరిదీ ఒకే బాట8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8మంది బిజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో విఫలంకేంద్రంలో పలుకుబడి అడ్డం పెట్టుకొని చంద్రబాబు చేసేకుట్రలకు బిజేపీ వత్తాసుచోద్యం చూస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీటి హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేసేది బీఆర్ఎస్ సిద్దిపేట లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలుచంద్రబాబుకు చిత్తశుద్ది ఉంటే,తెలంగాణనిర్మిస్తున్న ప్రాజెక్టులకు అభ్యంతరం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్**







**సిద్దిపేట జిల్లా,**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించలేదని, సముద్రంలో కలిసే నీటిని తీసుకువెళ్తున్నాని, తెలంగాణ ఏపీ రెండు కళ్ల లాంటివని, రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని కోరుకుంటున్నానని అన్నారు.పూర్తిగా సత్యదూరమైన వాస్తవాలను ఆయన నిన్న మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బిజేపీ పక్ష పాత దోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది.రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదు, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదుఢిల్లీని చూస్తే రేవంత్ కు భయం, బాబు పట్ల గురు దక్షిణదింతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతున్న దిమీకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అయితే, నాగార్జున సాగర్ ఎడమ కాల్వను ఎండబెట్టి, సాగర్ కుడి కాల్వ నుంచి నిండుగా నీళ్లు తీసుకుపోతున్నావు.ఇదేనా సమన్యాయం. కృష్ణా జలాల్లో ఏపీకి తాత్కాలికంగా కేటాయించిన వాటా ప్రకారం 512 టీఎంసీలు రావాలి.కానీ మీరు 655 టీఎంసీల నీరు వాడారుతెలంగాణకు 343 టీఎంసీ రావాలి. కాని తెలంగాణకు 220 వచ్చిందిఢిల్లీలో ఉన్న మీ పలుకుబడి ఉపయోగించి బిజేపీ, చంద్రబాబు తెలంగాణ నోరు కొట్టారునాగార్జున సాగర్, శ్రీశైలం నుంచి రోజుకు రెండు టీఎంసీలు తీసుకుపోతున్నరు.తెలంగాణకు సాగు నీరు, తాగు నీరు లేకుండా చేస్తున్నారు.హైద్రాబాద్ తాగు నీరు, ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందిమీరు దత్తత తీసుకున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్, బీమా కింద కూడా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందిసమన్యాయం మాటల్లో ఉంది, చేతల్లో ఆంధ్రకు మాత్రమే ఉంది. తెలంగాణ విషయంలో మీది పక్షపాత దోరణికృష్ణా జలాల్లో అన్యాయంగా నీళ్లు తీసుకుపోయి తెలంగాణకు అన్యాయం చేసింది మీరు కాదాగోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సముద్రంలో కలిసే నీళ్ళు తీసుకుపోతే తప్పేంటి అంటున్నారు.కృష్ణా నది విషయంలోనూ అదే జరిగింది. పెన్నా బేసిన్ లో ప్రాజెక్టులు కట్టి నదీ పరివాహక ప్రాంతం బయట కృష్ణా జలాలు వాడుతున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టి తెలంగాణ నోరు కొట్టారు.అత్యధిక ప్రాంతం తెలంగాణలో పారితే, ఎక్కువ వాటా లేకుండా అన్యాయం చేసారు.అందుకే తెలంగాణ ఉద్యమం పుట్టిందిగోదావరి జాలల విషయంలోనూ అదే పని చేస్తున్నరు.బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను గోదావరి నుంచి పెన్నా బేసిన్ కు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.బచావత్ ట్రిబ్యునల్ గోదావరి లో 1480 టీఎంసీలను ఉమ్మడి ఏపీకి కేటాయించింది.అప్పటి ప్రభుత్వ జీవోల ప్రకరామే 968 టీఎంసీ తెలంగాణకు కేటాయించారు.కానీ వాడకంలో ఎప్పుడూ 200 టీఎంసీలు దాటలేదు.అందుకే కేసీఆర్ సీఎం అయ్యాక గోదావరి నదిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో 240 టీఎంసీలతో కాళేశ్వరం ప్రాజెక్టును, 47 టీఎంసీలతో సమ్మక్క సాగర్, 65 టీంఎంసీలతో సమ్మక్క సాగర్ ను, 12 టీఎంసీలతో వార్ధా ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు.కానీ చంద్రబాబు సీఎం కాగానే ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్ లు వాపస్ వస్తున్నాయి.కేసీఆర్ శక్తి యుక్తులతో కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు సాధించా రుసీతమ్మ సాగర్, సమ్మక్క సాగర్, వార్ధా, కాళేశ్వరం మూడో టీఎంసీలకు అన్ని అనుమ తులు సాధించి చివరి స్టేజీలో ఉంది.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం, చంద్రబాబు తన పలుకుబడి కేంద్రంలో ఉపయోగించి డీపీఆర్ లు వాపస్ వచ్చేలా చేసిండు.రేవంత్ రెడ్డికి బిజేపిని ప్రశ్నించే తెగువ లేదు, తెలివి లేదు.ఢిల్లీలో రేవంత్ రెడ్డిని జర్నలిస్టులు ప్రశ్నలు అడిగితే అవగాహన లేక ఐ యామ్ నాట్ రైట్ ద పర్సన్ అని పక్కకు తప్పుకు న్నడు.ఈయన చంద్రబాబును ఎదురించి చంద్ర బాబును ప్రాజెక్టులు సాది,స్తారా, అక్రమ ప్రాజెక్టులను ఆపగలు గుతారా? చంద్రబాబు దగ్గర పని చేసిన వారిని తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదా రులుగా నియమించాడు.తెలంగాణకు ఎలా న్యాయం జరుగుతుంది .కాళేశ్వరం మంచిది అన్నరు. కనీసం ఒక మాట నిజం చెప్పారు. కానీ, నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయ త్నం చేయలేదు అన్నడు.13.06.2018 నాడు చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖను విడుదల చేస్తున్నా.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.కానీ కాళేశ్వరం అడ్డుకోలేదు అని మాట్లాడారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు.ఒక్క కాళేశ్వరమే కాదు, వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచితే దాన్ని వ్యతిరేకిస్తూ లేఖ రాసారు, పాలమూరు ఎత్తి పోతల, డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు.శాంపిల్ గా కొన్ని విడుదల చేస్తున్నాం. ఇంకా పదుల సంఖ్యలో చంద్రబాబు, ఆయన ప్రభుత్వం రాసిన లేఖలు ఉన్నయి.మీరేమో ఎలాంటి అనుమతులు లేకుండా బనకచర్ల ద్వారా నీళ్ల తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తారు.కానీ తెలంగాణలో రాష్ట్ర విభజన కంటే ముందే ప్రారంభమైన పాత ప్రాజెక్టులైన పాలమూరు, డిండి, కాళేశ్వరం ప్రాజెక్టులను వ్యతిరేకిస్తారు.పాత ప్రాజెక్టులను వ్యతిరేకిస్తారు, మీరు మాత్రం కొత్త ప్రాజెక్టులకు ఎవని అనుమతి లేదు, ఢిల్లీలో నాకు అధికారం ఉందని దంచుకుపోతా అంటున్నరు.ఇది సమన్యాయం ఎట్లా అయితది. ఇది రెండు కళ్ల సిద్ధాంతం ఎట్ల అయితది.కాళేశ్వరం అనేది తెలంగాణ లైఫ్ లైన్. 18.25లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 18.83లక్షల ఎకరాల స్థిరీకరణ.హైద్రాబాద్ సహా, సగం తెలంగాణకు సాగు, తాగు నీరు అందించే ప్రాజెక్టు. దీన్ని వ్యతిరేకించడం అంటే తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేయడం.తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ చంద్రబాబు డజన్ల కొద్ది ఉత్తరాలు రాసిండుబనకచర్ల కోసం ఆనాటివి మర్చిపోయి ఇప్పుడు మాట్లాడితే మేం మర్చిపోం కదాతెలంగాణకు న్యాయం కోసం ఏనాడు చంద్రబాబు మాట్లాడలేదు, ఏపీ హక్కుల కోసమే మాట్లాడారుతెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబు, జగన్ లది ఒకే బాటసూటిగా అడుతున్న. గోదావారి 969 టీఎంసీలు నీళ్లు కేటాయించారు కదా. ముందు మా నికర జలాల మీద నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఆపండినికరజలాల వినియోగం కోసం నిర్మిస్తున్న సీతమ్మసాగర్, సమ్మక్క సాగర్, కాళేశ్వరం మూడో టీఎంసీ, వార్ధా ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ లేఖ రాసారు.నిజంగా తెలంగాణ మీద ప్రేమ నిజం అయితే, రెండు కళ్ల సిద్దా ంతం నిజం అయితే, సమన్యాయం నిజమైతే ఈ నాలుగు ప్రాజెక్టులు తెలంగాణకు అనుమతి ఇవ్వండి, ఏపీకి అభ్యంతరం లేదు అని కేంద్రానికి ఉత్తరం రాయండిగోదావరిలో నీళ్లు చాలా ఉన్నవి అంటున్నారు కదా. కేం ద్రానికి వెంటనే లేఖ రాయండి. మీ మాటలు నిజం అయితే ఎందుకు అడ్డుకుంటున్నారు .మీరు లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నం పాలమూరు జిల్లాలో నిర్మిస్తున్న పాలమూరు, డిండి ఎత్తి పోతల పథకాలకు అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాసి మీ సమన్యాయం నిరూపించండి. సమన్యాయం నిజమే అయితే పాలమూరులో వేసిన ఎన్ జి టి కేసు విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.కేసీఆర్ ఎంతో ఆలోచించి 45 టీఎంసీలు పాలమూరు ఎత్తిపోతల కోసం నికర జలాలు కేటాయించి, కేంద్రానికి డీపీఆర్ పంపినం.సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ బజాజ్ నేతృత్వంలో కమిటి వేస్తే, చంద్రబాబు కిరికిరి పెట్టి, తన పలుకుబడి ఉపయోగించిఇవాల్టి వరకు రిపోర్టు బయటికి రానివ్వలేదు.ఆ రిపోర్టు వస్తే పాలమూరు ప్రాజెక్టు ఆగదు, మీ సమన్యాయం నిజం అయితే ఎందుకు పాలమూరు మీద ఎన్జీటి కేసు వేసారుచంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నం.ఢిల్లీ చంద్రబాబు చేతుల్లో ఉంది. పలుకుబడి ఉప యోగించి బడ్జెట్ లో ఏపీకి డబ్బులు తెచ్చుకున్నరు.స మన్యా యం అయితే తెలంగాణకు బడ్జెట్ లో గుండు సున్నా ఎం దుకు వచ్చిందిరేవంత్ రెడ్డికి చేతకాలేదు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8మంది కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చేసిందేం లేదుసమన్యాయం అని చెబుతున్న మీరు ఎందుకు మాట్లాడలేదు. ఎందుకంటే మీ రెండు కళ్లు ఆంధ్రప్రదేశ్ దిక్కే చూస్తున్నయివైజాగ్ ఉక్కు ఫ్యాక్టీరిని ప్రైవేటీకరణ చేయకుండ ఆపారు.కేసీఆర్ గారు విశాఖ ఉక్కుకు మద్దతు తెలిపారు. ప్రైవేటీకరణ చేయొద్దని మాట్లాడారు.మీరు కేంద్రంలో పలుకుబడి ఉపయోగించి విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయకుండా కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ తెచ్చుకున్నరు.మీ సమన్యాయం నిజమే అయితే ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తుక్కు కింద అమ్ముతున్నరు. ఎందుకు ఉత్తరం రాయడం లేదు, ఎందుకు మాట్లాడటం లేదుమీ రెండు కళ్లు, సమన్యాయం పెదవుల మీద ఉందిమీకు తెలంగాణ పట్ల ఎలాంటి ప్రేమ లేదు.ఆదిలాబాద్ సిమెంట్ ప్రైవేటీకరించడం వద్దు అని డిమాండ్ చేయండిపోలవరం వలే, పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేయండికాంగ్రెస్ ఎంపీలు అడుగరు, బిజేపీ ఎంపీలు ప్రశ్నించరు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సెమెంట్ ఫ్యాక్టీరిని తుక్కు కింద అమ్మితే చోద్యం చూస్తున్నడుచంద్రబాబుకు బిజేపీ వత్తాసు పలుకుతున్నది, రేవంత్ మాట్లాడడు, ఎంపీలు నోరు మెదపరు.అందుకే తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ గొంతు విప్పాల్సి వస్తున్న ది.తెలంగాణకు అన్యాయం బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. ప్రజలను చైతన్యం చేస్తం. బిజేపీ,చంద్రబాబు కుట్రలను తిప్పిగొడుతం. రేవంత్ రెడ్డి చేతగాని తనాన్ని ఎండగడుతం.

# గుర్తింపులేని హీరోలు - అంకితభావం కలిగిన దంత వైద్యులు

(06 మార్చి "జాతీయ దంత వైద్యుల దినోత్సవం" సందర్భంగా)హృదయంలో ఊటగా ఎగిసిపడిన ఆనంద తరంగాలు చిరునవ్వు రూపంలో బయట పడతాయి. మనకు నచ్చిన వారితో మనసారా నవ్వడం ఓ అద్భుత అవకాశం. పకపక నవ్వితే నోటి దుర్వాసన వస్తుందేమో అంటూ వెనక్కి తగ్గడం సహజంగానే జరుగుతుంది. నోటి దుర్వాసన, పంటి అపరిశుభ్రతల మూలంగా పౌరసమాజంలో ముందుకుపోలేక, వెనక్కి తగ్గలేక సందిగ్ధంలో మునిగిపోతుంటాం. నోటి పరిశుభ్రత, దంతాల ఆరోగ్య పరిరక్షణలకు మనం తగు జాగ్రత్తలు తీసుకోవడం, దంత లేదా నోటి అనారోగ్యం కలిగితేనే డెంటిస్టును లేదా దంత వైద్యున్ని సంప్రదిస్తాం. వైద్య వృత్తిలో తగు ప్రాధాన్యం లేని దంత వైద్యుల సేవలను సమాజం తగు రీతిలో గుర్తించలేదు. అలాంటి దంత వైద్యులు అజ్ఞాత హీరోల వలె సమాజంలో "అన్సంగ్ హీరోల" వలె విలువైన సేవలను అందిస్తున్నారు. జాతీయ దంత వైద్యుల దినోత్సవం:నోరు, దంతాలు, చిగుర్ల ఆరోగ్య పరిరక్షణలో అవిశ్రాంత సేవలను అందిస్తున్న డెంటిస్టుల అమూల్య సేవలను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 06 మార్చిన "జాతీయ దంత వైద్యుల దినోత్సవం" లేదా "నేషనల్ డెంటిస్ట్ డే"ను పాటించడం 2013 నుంచి ఆనవాయితీగా మారింది. దంతాలు, చిగుర్లు, నోటి పరిశుభ్రత కొరవడితే పలు రకాలైన అనారోగ్యాలు కలగడం, పంటి నొప్పులు బాధ పెట్టడం జరిగినపుడు దంత ఆరోగ్య పరిరక్షణ, నోటి పరిశుభ్రత, చిగుర్ల ఆరోగ్యం లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవసంపూర్ణ ఆరోగ్య సిద్ధి లాంటి లక్ష్యాలను ఛేదించడంలో దంత వైద్యులు అంకితభావంతో అమూల్య సేవలను అందిస్తున్నారు. దంత పరిశుభ్రతకు పాటించాల్సిన జాగ్రత్తలు:నిత్యం రెండు సార్లు ఉదయం/ రాత్రి నిద్రకు ముందు దంతాలను సాఫ్ట్ బ్రష్తో శుభ్రం చేసుకోవడం, ఆహార ఆహారానికి మధ్య ఏ రకమైన ఆహారం తీసుకోకపోవడం, దంతాల్లో ఆహారం చిక్కుకోకుండా జాగ్రత్త పడడం లేదా చిక్కుకున్న వాటిని శుభ్రం చేసుకోవడం నాలుకను శుభ్రం చేయడం, తిన్న తర్వాత నోటిని జాగ్రత్తగా శుభ్రం చేసుకోవడం లేదా నీటితో పుక్కిలించి ఉంచేయడం, ప్రతి 3 లేదా 4 మాసాలకు ఒకసారి టూత్ బ్రష్ను మార్చి వేయడం, ఓరల్ సెక్స్లో తగు రక్షణ తీసుకోవడం, ఆడుతున్న సమయాల్లో మౌత్ గార్డ్లను వాడడం, గర్భవతులు తప్పనిసరిగా ప్రసవానికి ముందు దంత వైద్యుల సలహాలు తీసుకోవడం, ఏడాదికి రెండు పర్యాయాలు దంత వైద్యులను సంప్రదించడం, పోషకాహారం తీసుకోవడం, అతి శీతల పదార్థాలకు దూరంగా ఉండడం, పొగాకు లాంటి దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు దంత కృతజ్ఞతాపూర్వకంగా కానుకలు అందజేయడం,జరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో దంత వైద్యం నవ్య టెక్నాలజీలను ఆకళింపు చేసుకొని చికిత్సా పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులకు లోనవుతున్నది. మన ఆరోగ్య కర చిరునవ్వుకు కారణమైన తెర వెనుక హీరోలుగా దంత వైద్యులు చేస్తున్న నసేవలకు తగు విధంగా కృతజ్ఞతలు తెలియజేయడం మన కనీస ధర్మం. పౌర సమాజ నోటి శుభ్రతే లక్ష్యంగా డెంటిస్టులు చేస్తున్న సేవలను గుర్తించి మన కృతజ్ఞతలను, మన అభిమానాలను వారి పై కుమ్మరిద్దాం, ఆరోగ్యకర చిరు నవ్వులతో జీవితాంతం అనుక్షణం ఆస్వాదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించండి: అఖిలపక్ష రైతు సంఘం, ప్రజాసంఘాలు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మరియు పలనాడు జిల్లా ప్రజల వరప్రసాదాయని అయినటువంటి వరికపుడిశెల ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించి, నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని పలనాడు జిల్లా రైతు సంఘాల మరియు ప్రజా సంఘాల సమన్వయ సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం అఖిలపక్ష రైతు సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ అరుణ్ బాబు గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై రాధాకృష్ణ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారని , రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు అప్పు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే, పంట అమ్మ బోయేసరికి గతం కంటే ధర సగానికి సగం పడిపోవడంతో రైతులు లబో,దిబోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకొని క్వింటాకు 25 వేల రూపాయల చొప్పున మిర్చిని కొనుగోలు చేయటం జరిగితేనే భవిష్యత్తులో రైతు వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తాడని అన్నారు. లేకుంటే అప్పుల భారంతో రైతులు మరింత సంక్షోభంలో దిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పల్నాడు జిల్లా లో 100 గ్రామాలకు తాగునీరు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే వరికపుడి శల ప్రాజెక్టు మూడుసార్లు శంకుస్థాపన




జరిగిన, నేటికీ నిధులు కేటాయించక ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ప్రాజెక్టు కు నిధులు కేటాయించి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రెడ్ భాషా ,రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఏమాత్రం ఉపయోగపడే విధంగా లేదన్నారు. అన్నదాత సుఖీభవ కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 20 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, కె ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్ కృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలో 13 నెలల పాటు సాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం మెడల వంచి వ్యవసాయాన్ని దెబ్బతీసే మూడు చట్టాలను వెనక్కి కొట్టారని, అయినా సరే మళ్లీ దొడ్డి దారిన అదే చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేసేందుకు చేసే ప్రయత్నాలను రైతాంగం ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, ఉపాధ్యక్షులు పెండ్యాల మహేష్, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, మస్తాన్వలి, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు కంబాల కొండలు, పుల్లారెడ్డి, వెంకట్రావు గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ అదుపు తప్పి డ్రైవర్ మృతి

**న్యూస్9పల్నాడుజిల్లాప్రతినిధి:-**కారంపూడి మండలం,నరమలపాడు శివారులో బుధవారం తెల్లవారుజామున ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలోకి దూసుకు వెళ్ళటంతో డ్రైవర్ ట్రాక్టర్ కిందపడి మృతి చెందారు. పూర్తి వివరాల్లోకెళితే కాకినాడ జిల్లా, పత్తిపాడు మండలం, చింతలవూరు గ్రామానికి చెందిన తాడి.సత్తిబాబు (40) పల్నాడు జిల్లా, వినుకొండ నుండి తెలంగాణ సూర్యపేట కు సుబాబులు చెట్లు నరకడానికి వెళ్తున్న తరుణంలో కారంపూడి మం డలం, నరమలపాడు శివారులో ట్రాక్టర్ అదుపుతప్పడంతో డ్రైవర్ కింద పడిపోవడంతో ట్రాక్టర్ టైర్ అతని పైకి ఎక్కటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాకినాడ జిల్లా నుండి విను కొండకు చేరుకొని అక్కడ ఉన్న ట్రాక్టర్ ను తెలంగాణకు తీసుకె ళ్తున్న తరుణంలో మృత్యువు కాటు వేసింది. దీంతో కారం పూడి ఎస్సై. వాసు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన వ్యక్తిని పోస్టు మార్టం నిమిత్త గురజాల ప్రభుత్వ హాస్ప టలకు తరలించారు.





# అంబేద్కర్ వాది సంఘసంస్కర్త కిరణ్ కాలుకు ఆపరేషన్ అయినందున పరామర్శించిన ఏవైఎస్ నాయకులు

**చిట్యాల మార్చి 5 :** మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళుతూ గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించిన సంఘసంస్కర్త చిట్యాల మండల కేంద్రంలోని రామ్ నగర్ కు చెందిన గురుకుంట్ల కిరణ్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగిలి ఆపరేషన్ అయినందున పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మరియు మండల నాయకులు బుధవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స పొందుతున్నా గురుకుంట్ల కిరణ్ ను అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మండల నాయకులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించార అనంతరం వారు మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారితో పాటు మహనీయుల ఆశయాలను సిద్ధాంతాలను స్వచ్ఛందంగా కొనసాగించడమే కాకుండా సమాజంలో ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తు ఎదుగుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో దెబ్బ తగిలి కాలుకు ఆపరేషన్ కావడం బాధాకరం అన్నారు. నీతి నిజాయితీగా ఉంటు అంబేద్కర్ వాడియైన కిరణ్ మహనీయుల కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలకు



స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని, తొందరగా కోలుకొని మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కిరణ్ కు సూచించారు మల్లయ్య తో పాటు సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్ సహాయ కార్యదర్శి కనకం తిరుపతి వర్ధమాన గేయ రచయిత దాసారపు నరేష్ ఏవైఎస్ మండల నాయకులు సరిగొమ్ముల రాజేందర్.

# నిజాం కాలేజీలో ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

**అబిడ్స్** :జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం నూతన విద్యా విధానంలో అందిస్తున్న వివిధ రకాలైన ప్రోగ్రాములు విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. ఇగ్నో ప్రాంతీయ స్నాతకోత్సవాన్ని నిజాం కళాశాలలో గల ఏసీ ఆడిటోరియంలో నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. 2047 సంవత్సరానికి 100 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడంలోనూ దేశంలోని ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో యువ విద్యార్థులు, ఉద్యోగులు ముందంజలో ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా భారత దూరవిద్య పితామహుడు తెలంగాణకు చెందిన ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి సేవలను కొనియాడారు. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రానికి సంబంధించి 2370 పిజి, డిగ్రీ, డిప్లొమా సర్టిఫికెట్ స్నాతకోత్సవ డిగ్రీలను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ కే రమేష్ వార్షిక నివేదికను సమర్పించారు. హైదరాబాద్ ప్రాంతీయ ప్రతిభను కనబరిచిన ఇద్దరు విద్యార్థులు బంగారు పథకాలను సాధించారని తెలిపారు. దేశవ్యాప్తంగా అందిస్తున్న అనేక రకాల నూతన ప్రోగ్రాములు తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో తేవడంతో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కేంద్రం సహాయక సంచారకులు డాక్టర్ రాజు బోళ్ళ, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**54వ జాతీయ భద్రతా వారోత్సవాలను కారంపూడి శివారులో ఉన్న శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రమాధాలను నివారించడానికి భద్రతను అనుసరిం చాలన్నారు.భద్రత, ఆరోగ్యం ,పర్యావరణ, పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పరమేశ్వరరావు, రాంబాబు అనంతరం భద్రత పథకాన్ని ఆవిష్కరించారు. కార్మికుల చే ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, నివాదములు మరియు చిత్రలేఖములు పోటీల్లో పాల్గొన్న విజేతలకు పరమేశ్వరరావు, రాంబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీలో పని చేస్తున్న వివిధ విభాగాల అధిపతులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పి జి ఆర్ ఎస్ ప్రోగ్రాం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** బుధవారం ఉదయం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీసీ లో పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కరం పై రివ్యూ నిర్వచించారు. జిల్లా పి జి ఆర్ ఎస్ పిర్యాదులు పరిస్కారం లో జిల్లా మండల స్థాయి అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పిర్యాదు ఎక్కడి నుండి వచ్చినదీ పరిశీలించి, పరిష్కరించాలని తెలిపారు. నేరుగా గౌరవ ముఖ్యమంత్రి వారికీ ఇచ్చివారి ఎండార్స్మెంట్ ఉన్న ఫిర్యాదుల విషయం లో సంబంధిత అధికారులు విచారణ చేసి నివేదిక కలెక్టర్ వారికీ లేదా పొలిసు శాఖ సంబంధించి అయితే ఎస్ పి వారికీ సమర్పించాలి. సంబంధిత పిర్యాదుదారుతో కలెక్టర్ / ఎస్ పి వారు నేరుగా మాట్లాడి పరిష్కరించదగినదా లేదా అనేది చూడడం జరుగుతుంది. ఏ పిర్యాదు రేఓపెన్ కాకూ డదని, ఫిర్యాదుదారు తో అధికారి మాట్లాడాలని , అదేవిధంగా నివేదిక ను వారికీ ఇవ్వాలని తెలిపారు, పి జి ఆర్ ఎస్ విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గౌరవ ముఖ్యమంత్రి వారికీ ఇచ్చి ఎండోర్స్మెంట్ ఉన్న ఫిర్యాదుల విషయం లో తప్ప మిగిలిన అన్ని పిర్యాదులు సంబంధిత అధికారి క్లోజ్ చేయవచ్చని తెలిపారు, పి జి ఆర్ ఎస్ పిర్యాదులపైనా 4 స్థాయిలలో ఆడిట్ నిర్వహిస్తారని, పిర్యాదు దారు తో మాట్లాడకపోయినా, నివేదిక వారికీ ఇవ్వక పోయినా, తప్పు ఎండార్స్మెంట్ ఇచ్చినా ఆడిట్ లో రీఓపెన్ చేయడం జరుగుతుందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి వారికీ ఇచ్చి వారి ఎండార్స్మెంట్ ఉన్న ఫిర్యాదుదారులు ఇంకొల్లు కు చెందిన గంటా సుబ్బారావు తో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. పిర్యాదు దారు చెప్పిన అంశములపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి రికార్డులు వెరిఫికేషన్ కొరకు 10వ తేదీ సమయం ఇచ్చారు. మరొక పిర్యాదుదారు అచంపేట మండలం నిందుజెర్ల గ్రామానికి చెందిన శ్రీమతి పి . నాగరత్తమ్మ తో కూడా ఫోన్ లో మాట్లాడి పిర్యాదు అంశములను చర్చించారు. ఫిర్యాదుపై పోలీసు వారికి సూచనలు చేశారు.

# సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన గత వైసిపి ప్రభుత్వం: చీఫ్ విప్ జీవి

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పట్ల గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి రైతులకు తీరని అన్యాయం చేసిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే ప్రారంభమంటూ జగన్ ప్రభుత్వం రైతులను మోసం చేయడం దుర్మార్గమన్నారు. నదుల అనుసంధానంతో రాష్ట్రమంతా సస్యశ్యామలం చేయాలని లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారని అన్నారు. బొల్లాపల్లి రిజర్వాయర్ తో పాటు, వరికపూడిసెల ప్రాజెక్టు



పూర్తి చేయాలని చీఫ్ విప్ జీవి గారు కోరారు.

# మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించండి

## జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో మహిళా దినోత్సవ వారోత్స వాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావులు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో మహిళా దినోత్సవ వారోత్సవాలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారోత్సవాల నిర్వహణ నోడల్ అధికారిగా ఐసీడీఎస్ పీడీ ఉమదేవిని నియమించారు. మార్చి 06న జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీల నిర్వహి స్తామన్నారు. అన్ని శాఖలు వారీగా మహిళా ఉద్యోగినులు, ఆయా శాఖలు సేవలు అందించే మహిళా ఉద్యోగులను తగిన రీతిలో గౌరవిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, డీఎఫ్ఓ కృష్ణ ప్రియ, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

## : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్. ప్రతినిధి :** గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో దాదాపు 11 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించేందుకు గత పదివేల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సుభాష్ చంద్రబోస్ నగర్ అధ్యక్షులు పత్తి శ్రీనివాస్, కాలనీవాసులు సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, పాల్గొన్నారు.



# "కైసర్ నగర్" లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ప్రతినిధి :**

గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు 22 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయం నందు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గాజుల రామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్,



ఇమ్రాన్ బేగ్, హమీద్, మసూద్, ఆతీఫ్, సాయిబాబా, అజయ్, నయీం, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, మహిళా నాయకురాలు మామి, కైసర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణనతో సామాజిక న్యాయం..

**ముదిరాజ్ లకు పెరగనున్న రాజకీయ అవకాశాలు..**
**ఈ అవకాశాన్ని ముదిరాజ్ బిడ్డలు అందిపుచ్చుకోవాలి..**
**కాంగ్రెస్ ప్రభుత్వం వలనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు..రాహుల్ గాంధీ గారి ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సాధ్యమైంది.ముదిరాజులమంతా కాంగ్రెస్ కు రుణపడి ఉంటాం..**
**త్వరలో లక్షలాది మంది బీసీలతో భారీ కృతజ్ఞత సభ**
**నీలం మధు ముదిరాజ్..శంషాబాద్ లో ముదిరాజ్ కృతజ్ఞత సభ..ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు..**
**సీఎం మరియు కాంగ్రెస్ అగ్రనాయకుల చిత్రపటానికి పాలాభిషేకం..**

**పటాన్ చేరు :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ బీసీ కులగణనతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం తొండుపల్లి - శంషాబాద్ పరిధిలోని ఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ కృతజ్ఞత సభలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ జనాభా ప్రాతిపాదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. బీసీ కులగణన తో బీసీలలో ముదిరాజ్ లు అగ్రభాగంలో ఉన్నారని తెలిపారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజుల ప్రాతినిధ్యం పెరగనుందన్నారు. దీంతో మన జాతి బిడ్డలకు రాజకీయంగా మంచి రోజులు రానున్నాయని సరికొత్త నాయకులు పుట్టుక రావడానికి ఇది సదవకాశమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఈ మహత్తర నిర్ణయం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ సహాయం తో ఇప్పటికే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా అడుగులు వేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ కులగణనతో మన జాతికి లభించే ప్రాధాన్యాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మనకి సదవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ముదిరాజ్ బిడ్డలంతా కాంగ్రెస్ కి



మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముదిరాజుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని మాకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు.బీసీ కులగలను చేపట్టి బీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తున్న కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు త్వరలో లక్షలాదిమంది బీసీలతో కలిసి కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తామని ఆయన వేదిక మీదుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్, అందే బాబన్న, గుండ్లపల్లి శ్రీనివాస్, మిద్దెల సంతోష్, జగన్మోహన్,వెంకటేశ్, డీఎల్ పాండు, లాలాపేట లల్లు,నీలకంఠ, వెంకటేశ్, తలారి మల్లేష్, మర్రి ప్రభాకర్, ముల కనకయ్య,బలుగారి నర్సింలు, నారాబోయిన శ్రీనివాస్,సుంకరబోయిన మహేష్,ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్నదే జరిగింది.. రాత్రికి రాత్రి హోటల్‌గా మారిన బస్ షెల్టర్

**ఎర్రగడ్డ :** అనుకున్నదే జరిగింది. ఆర్టీసీ ప్రయాణికులకు సేద తీర్చాల్సిన బోరబండ బస్ టెర్మినల్‌లోని బస్ షెల్టర్ రాత్రికి రాత్రి హోటల్ గా మారింది. డివిజన్‌కు చెందిన కొందరు ఘనులు రెండు రోజుల క్రితం తమ ఆధీనంలో కి తీసుకున్నారు. షెల్టర్‌కు షెట్టర్‌ను అమర్చి మంగళవారం రాత్రి ఓ వ్యక్తికి అద్దెకు ఇచ్చారు. రూ.5 లక్షలు అడ్వాన్స్.. నెలకు రూ.25 వేలు కిరాయిగా ఒప్పందం కుదిరింది.షెల్టర్‌ను అద్దెకు తీసుకున్న వ్యక్తి అందులో హోటల్ వ్యాపారం మొదలు పెట్టాడు. కళ్ల ముందు ఇంతగా జరిగినా అటు ఆర్టీసీ వారు, ఇటు బల్దియా కన్నెత్తి చూడకపోవడం.. పలు అనుమానాలకు తావిస్తోంది. గమనించాల్సిన మరొక విషయం ఏమిటంటే.. గత జులై నెలలో బస్ షెల్టర్‌ను ప్రారంభించిన నాయకుల్లో నెలకు రూ.25 వేలు కిరాయిగా ఒప్పందం కుదిరింది.షెల్టర్‌ను అద్దెకు తీసుకున్న వ్యక్తి అందులో హోటల్ వ్యాపారం మొదలు పెట్టాడు. కళ్ల ముందు ఇంతగా జరిగినా అటు ఆర్టీసీ వారు, ఇటు బల్దియా కన్నెత్తి చూడకపోవడం..పలు అనుమానాలకు తావిస్తోంది. గమనించాల్సిన మరొక విషయం ఏమిటంటే.. గత జులై నెలలో బస్ షెల్టర్‌ను ప్రారంభించిన నాయకుల్లో కొందరి ప్రమేయం ఉన్నదని స్థానికంగా వినిపిస్తుంది.





# రేపు మద్యం షాపులకు లాటరీ



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా ఈనెల 6వ తేదీన గీత సామాజిక వర్గాల మద్యం టెండర్లకు లాటరీ తీయడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరిండెంట్ మణికంఠ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సమక్షంలో లాటరీ తీయడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లాలో పల్నాడు జిల్లాలోని 13 మద్యము పాపులకు గీత సామాజిక వర్గం వారికి సంబంధించి 199 దరఖాస్తులు వచ్చాయనితెలిపారు. లాటరీ దగ్గించుకున్న వాళ్లకి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. కావున టెండర్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరు. లాటరీ నిర్వహించు సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. దరఖాస్తు దారులు అందరూ తప్పక తమ వెంట దరఖాస్తు దారు అప్లికేషన్ కాపీ, ఎంట్రీ పాస్ మరియు తహశీల్దార్ జారీపల్నాడు జిల్లాలో పల్నాడు జిల్లాలోని 13 చేసిన కుల మరియు ఉప కుల దృవీకరణ పత్రములను వెంట తీసుకొని రావాల్సి ఉంది . లాటరీ లో మద్యము షాపులు పొందిన సెలెక్ట్. (ఎంపిక కాబడిన) దరఖాస్తుదారుడు గవర్నమెంట్ వారికి చెల్లించవలిసిన మొదటి విడత 1/6 వంతు రిటైల్ ఎక్సైట్ టాక్స్ ను వెంటనే చెల్లించవలెను. ప్రతి మద్యము దకాణమునకు ఒక సెలెక్ట్ అప్లికెంట్ మరియు ఇద్దరు రిజర్వ్ అప్లికెంట్స్ లను కూడా ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

# పల్నాడు జిల్లాలో దారుణ ఘటన

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
తీసుకున్న బాకీ తీర్చలేదని వడ్డీ వ్యాపారి ఆంజిబాబు కిడ్నాప్,హత్యసత్తెనపల్లికి చెందిన సుబాని వద్ద 12 లక్షలు అప్పుగా తీసుకున్న ముప్పాళ్ల ఆంజిబాబు.బాకీ తీర్చకుండా హైదరాబాద్ కి మకాం మార్చిన వడ్డీ వ్యాపారి ఆంజిబాబు.నాలుగు రోజుల క్రితం పిడుగురాళ్లలో ఉన్న తన మిత్రుడు వద్దకి వచ్చిన ఆంజిబాబు .ఆంజిబాబు రాకని తెలుసుకొని మిత్రులతో అతని వద్దకి వెళ్లిన సుబాని. ఆంజిబాబుని కారులో ఎక్కించుకుని మాచవరం మండలం నాగేశ్వరపురం తండాకి తీసుకెళ్లిన వైనం.బాకీ తీర్చాలని ఆంజిబాబుకి మద్యం తాగించి దాడి, అనంతరం నోట్లో పురుగుల మందు పోసిన ముఠా .స్థానికులు రావడాన్ని చూసి పరారైన దుండగులు.గుంటూరులోని ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన ఆంజి బాబు. హత్యకు గురైన ఆంజిబాబు స్వగ్రామం సత్తెనపల్లి మండలం పాకాలపాడు.ఘటనపై విచారణకు ఆదేశించిన గురజాల డీఎస్పీ జగదీష్.

# ఏపీ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు శుభవార్త

### 5 అదనపు సెలవులు మంజూరు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి అదనంగా 5 క్యాజువల్ సెలవులు మంజూరు చేసింది. తమకు క్యాజువల్ లీవ్స్ తక్కువగా ఉన్నాయని, పెంచాలని ఆయా ఉద్యోగులు చేసిన విజ్ఞప్తితో ప్రభుత్వంఈ సెలవులు మంజూరు చేసింది. త్వరలోనే దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేయనుంది.

# అనుమోలు శివ బాజీ నూతన వసంత ఘన వేడుకలు



**విస్సన్నపేట: న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలంలోని స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఏడవ వార్డు మెంబర్ అనుమోలు శివ బాజీ పుట్టిన రోజు సందర్భంగా అడగడుగునా శుభాకాంక్షల వెల్లువతో జన్మదిన ఉత్సవ వేడుకలను జరుపున్న అభిమానులు సాయంత్రం 7 గంటలకు నూజివీడు రోడ్ లోని టీ ట్రైప్స్ మాల్ నందు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిస్వార్థ ప్రజా ప్రేమికుడికి ఘన స్వాగతం పలికి భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో టిడిపి ,జనసేన, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మహాదేవపురం కమలమ్మ నగర్ లో సిసి రోడ్లు మంజూరైన కాలనిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ :**
కుత్బుల్లాపూర్ నియోజక`వర్గం పరిధిలోని 125 డివిజన్ మహాదే వపురం కమలమ్మ కాలనీ నివాసుల విన్నపం మేరకు 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా కాలనీలలో పర్యటించారు. అనం తరం కమలమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూమహాదేవపురం కమలమ్మ కాలనీ వాసుల కల నెరవేరింది అన్నారు. కమలమ్మ కాలనీ వాసుల తరుపున ఇన్చార్జి మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్,వెంకట్ రెడ్డి, యాదవరావు,రమణారెడ్డి,శ్రీనివాసరావు, రామచంద్ర రెడ్డి,దిలీప్,ప్రవీణ్,ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నవీన్ రావ్, కోటేశ్వరరావు,భాస్కర్,కాంతారావు, నారాయణరెడ్డి,విజయ్,రాజిరెడ్డి,రామకృష్ణ,నాగరాజు, సింహాచలం, మల్లేష్,పార్థసారథి,కృష్ణ గార్లతో పాటు మహాదేవపురం మరియు కమలమ్మ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మార్చి 5 :** బుధవారంనుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోనిమెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల మరియు %ు+=ా% లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్ష మొదటి రోజు -6410, పరీక్ష రాయాల్సి ఉండగా 6,180మంది పరీక్షకు హాజర య్యారని 230 వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో సదుపాయాలపై అడిగి తెలుసు కున్నారు.సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తర లించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవ కాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడి యారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడి యట్ అధికారి మాధవి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే



**ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు గుణపాఠమి హిందూ సమాజమంతా కాంగ్రెస్ కు ఇచ్చిన "రంజాన్" గిఫ్ట్ ఈ తీర్పుబీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్....ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలుడబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ చెంప చెళ్లుమన్పించారునోట్లు పంచినోళ్ల గూగుల్ పే లెక్కలన్నీ తీస్తాం.ఎవరినీ వదిలిపెట్టబోం కాంగ్రెస్ పై యుద్ధ భేరీ మోగిస్తున్నాం దమ్ముంటే తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండిఇకపై ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదేకేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్.**

**గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుతో అంబురాన్నింటిన సంబురాలు**

**కార్యకర్తలతో కలిసి సంబురాలు చేసుకున్న సంజయ్**

**కరీంనగర్ :** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల "ఛాంపియన్ ట్రోఫీ"లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఏమన్నారంటే....బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెబుతున్నా. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతోపాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాళ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించాం. నరేంద్రమోదీ నీతి, నిజాయితీ పాలనను, తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులను గుర్తించడంతోపాటు కార్యకర్తలు చేసిన పోరాటాలును గుర్తు చేసుకుని అద్భుతమైన విజయాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉంది. మా కార్యకర్తలు టీచర్లు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశాం. లాఠీదెబ్బలను, జైలుకు వెళ్లిన సంఘటలను గుర్తు చేసినం. మోదీ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. అవన్నీ గుర్తు చేసినం. మా పక్షాన నిలబడ్డందుకు అనందంగా ఉంది.మొన్న ఛాంపియన్ ట్రోఫీలో ఇండియా గెలిచింది. ఆరోజు, ఈరోజు అదే చెప్పిన. మాది ఇండియా టీం. విజయం సాధించి తీరుతామని చెప్పినం. వాళ్లు డబ్బు సంచులు పంచారు. మేం ఓటర్లను నమ్ముకున్నాం. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారుబీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేసినా, డబ్బు సంచులను పంచినా ఓటుకు రూ.5 వేల చొప్పున పంచినా వారి కుట్రలు ఫలించలేదు. మేం నయాపైసా ఖర్చు చేయలేదు. మా కార్యకర్తలే ఇంటింటికీ తిరిగారు. వారి కష్టం, మోదీ పాలన, అమ్మవారి దయవల్లే ఈరోజే మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చెంప చెళ్లుమన్పించారు. వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో... అవన్నీ గమనించిన ప్రజలు ఆ అభ్యర్థిని 3వ స్థానానికి పరిమితం చేశారు.మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచిలా కన్పించింది. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా విజయపరంపర బీజేపీదే. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ గెలుపు బీజేపీదే. ఎందుకంటే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే. సొమ్ము కేంద్రానిదైతే.. సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోంది. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనరు. మా పోరాటాలు, జైళ్లు, తిన్న లాఠీదెబ్బలను గుర్తు చేసుకున్నరు. మా కార్యకర్తల తలలు పగిలి రక్తం చిందించిన సంఘటనలను, త్యాగాలను గుర్తు చేసుకుని ఓటరు మహాశయులు ఓటేసి ఆశీర్వదించారు. వారి నమ్మకాన్ని నిలబెడతాం. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ యుద్ధం చేసేందుకు సిద్ధమవుతున్నం. ఇకనైనా కాంగ్రెస్ దిగిరావాలి. రాష్ట్రంలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తీర్పు ఇచ్చారు. వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలి. అట్లాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలి. ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇవ్వాలి. అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలి. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వీరితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి.ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. డబ్బుల పంపిణీపై అడిగిన ప్రశ్నకు...బీజేపీ ఎక్కడైనా పైసలు పంచిందా.. మీరే చెప్పండి. కొందరు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా విచ్చలవిడిగా డబ్బులు పంచారు. ఓటుకు రూ.5 వేల దాకా యూపీఐ ద్వారా పంపిణీ చేశారు. అవన్నీ బయటకు తీస్తాం. అడ్డగోలుగా సంపాదించిన సొమ్మును పంచి ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలుద్దామనుకున్నరు. ఎవరినీ వదిలిపెట్టబోం. రాజకీయాలను కలుషితం చేసే వాళ్లను వదిలిపెట్టబోం. ఎందుకంటే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే. సొమ్ము కేంద్రానిదైతే.. సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోంది. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. నిజాయితీగా కష్టపడే కార్యకర్తల పోరాటాలను, త్యాగాలకు విలువ లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు.తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ వాటా అధికం. కానీ వెనుకబడ్డ ఆదిలాబాద్ లో నిధులు కాంగ్రెస్, బీఆర్ఎస్ చెంప చెళుమన్పించారు. వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో...ఎక్కువ ఖర్చు చేస్తోంది. దీనినేమంటారు? అట్లాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీసీ సమాజం, హిందూ సమాజం ఓట్లేసి గెలిపించింది. ఒక వర్గానికి కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ పార్టీ యావత్ హిందూ సమాజం ఈ తీర్పు ద్వారా "రంజాన్" గిఫ్ట్ ఇచ్చింది. పండుగ చేసుకోమని చెప్పింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని, బండి సంజయ్ ను ఓడించేందుకు ముస్లిం సంఘాలన్నీ ఏకమై 'బండి సంజయ్ కు గుణపాఠం చెబుదాం. అందరూ ఏకమై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ కు ఓటేయాలని పిలుపినిచ్చింది. చివరకు ఏమైంది? వాళ్లంతా ఒకట్లైతే... హిందూ సమాజం కూడా ఏకమై బీజేపీ పక్షాన నిలిచింది.ఇప్పుడు కాంగ్రెస్ కు సవాల్ విసురుతున్నా... ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన ఉన్నారని భావిస్తే... తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. దమ్ముంటే వెంటనే ఎన్నికలు జరపాలి. బీజేపీ దమ్మేందో చూపిస్తాం..

# థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..?



మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. థైరాయిడ్ పనితీరులో అసమతుల్యతలు ఉంటే తద్వారా శరీరం మొత్తంపై ప్రభావం పడుతుంది. మన శరీర మెటబాలిజం, నిర్మాణం, శక్తి స్థాయిలకు అవసరం అయిన అనేక క్రియలను థైరాయిడ్ నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే శరీరంలో థైరాయిడ్ గ్రంథి పనితీరు కొందరికి మందగిస్తుంది. దీంతో థైరాయిడ్ వచ్చిందని అంటారు. శరీరంలో ఐయోడిన్ స్థాయిలు తగ్గితే థైరాయిడ్ సమస్య వస్తుంది. అందుకనే అయోడిన్ ఉన్న ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుందిపప్పు దినుసులు, బీన్స్..పప్పు దినుసులు, బీన్స్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో అయోడిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. వీటిని రోజువారి ఆహారంలో సలాడ్స్ లేదా సూప్స్‌లో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే మీరు తినే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా వరకు కంపెనీలు అయోడైజ్డ్ ఉప్పును తయారు చేస్తున్నాయి. ఉప్పులో కచ్చితంగా అయోడిన్‌ను కలపాలని ఎప్పటి నుంచో ప్రభుత్వం ఆదేశాలు అమలులో ఉన్నాయి. కనుక అన్ని కంపెనీలు అయోడైజ్డ్ సాల్ట్‌ను మాత్రమే తయారు చేస్తున్నాయి. కాబట్టి మీరు వాడుతున్న ఉప్పు అయోడైజ్డ్ సాల్ట్ అవునా, కాదా.. అన్న విషయాన్ని నిర్ధారించుకుని వాడాలి. అయోడిన్ ఉన్న ఉప్పు వాడితే ఈ పోషక పదార్థ లోపం రాకుండా చూసుకోవచ్చు.పాలు, పాల ఉత్పత్తులు.పాలు, పాల ఉత్పత్తుల్లోనూ అయోడిన్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా చీజ్, పెరుగు, పాలలలో అయోడిన్ ఉంటుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి కావల్సినంత అయోడిన్ లభిస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో అనేక జీవక్రియలు సాఫీగా నిర్వహించబడతాయి. కోడిగుడ్లలోనూ అయోడిన్ అధికంగానే ఉంటుంది. కోడిగుడ్లలో అయోడిన్‌తోపాటు జింక్, సెలీనియం కూడా అధికంగానే ఉంటాయి. ఇవి థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తాయి. కోడిగుడ్లను మీరు రోజూ ఉడకబెట్టి తింటే ఎంతో మేలు జరుగుతుంది. చేపలు..చేపల్లో అనేక పోషక పదార్థాలు ఉంటాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతోపాటు అయోడిన్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా థైరాయిడ్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలు ఇందుకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ బెర్రీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. జీవక్రియల వేగం పెరుగుతుంది. థైరాయిడ్ వల్ల వచ్చే అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు

# నగరం నడిబొడ్డున చెరువును పూడ్చేస్తున్నారు.. హైడ్రాకు కనిపించడం లేదా..?



**బంజారాహిల్స్, :** చెరువులు, కుంటల పరిరక్షణే లక్ష్యం అంటూ పేదలు నివాసం ఉంటున్న బస్తీలు, కాలనీల్లో హల్‌చల్ చేస్తున్న హైడ్రా అధికారులు నగరం నడిబొడ్డున చెరువును అడ్డగోలుగా పూడ్చేస్తుంటే చోద్యం చూస్తున్నారా..? శివారు ప్రాంతాల్లోనే తప్ప నగరం మధ్యన ఉన్న చెరువుల్లో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరుగుతుంటే పట్టించుకోరా..? అంటూ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బంజారాహిల్స్ రోడ్ నెం 1లోని తాజ్ బంజారా చెరువును గతంలో హమీద్‌కుంట అని పిలిచేవారు. గుండ్ల చెరువుగా రెవెన్యూ రికార్డుల్లో ఉండే ఈ చెరువు చుట్టూ ఆక్రమణలు రాకుండా చూడడంతో పాటు వాకర్ల కోసం గత ప్రభుత్వ హయాంలో 900 మీటర్ల మేర వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని చేపట్టారు. కాగా ఇటీవల బంజారాహిల్స్ రోడ్ నెం 1లోని శివాలయం పక్కన జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మొక్కలు నాటి పార్కుగా ఏర్పాటుచేశారు. అయితే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు చెరువులోని స్థలంలోకి చొచ్చుకుని వెళ్లి నిర్మాణ వ్యర్థాలు నింపి సుమారు 500 గజాల మేర చెరువును పూడ్చివేశారు. పదుల సంఖ్యంలో ట్రిప్పర్లతో భవన నిర్మాణ వ్యర్థాలు తీసుకువచ్చి చెరువులో పోయడంతో అసలే కబ్జాలతో నిండిపోయిన తాజ్ బంజారా చెరువు మరింత కుంచించుకపోయింది.జీహెచ్ఎంసీ పేరుతో సాగుతున్న చెరువు పూడ్చివేత వెనక స్థానికంగా ఉన్న కొంతమంది వ్యక్తుల హస్తం ఉందని, తమ గేదెలను, ఆవులను పూడ్చివేసిన స్థలంలో ఉంచేందుకే ఈ పనిచేశారని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు చెరువు ప్రారంభంలో సైతం అంబేద్కర్‌నగర్ బస్తీవైపు నాలాను అనుకుని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు చెరువులో మట్టి డంపింగ్ చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుటు లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్‌తో పాటు మరికొన్నినిర్మాణాల్లో కొంత భాగంగా తాజ్ బంజారా చెరువు బఫర్ జోన్‌లో ఉన్నాయని రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు గుర్తించి వారికి నోటీసులు జారీ చేశారు.అయితే ఇటీవల వారు సైతం చెరువులో వ్యర్థాలను పారవేస్తూ కాలుష్యానికి కారణంగా మారుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగంలోకి దిగి తాజ్ బంజారా చెరువులో వ్యర్థాలను తొలగించాలని, చెరువును పూడ్చిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తాజ్ బంజారా చెరువులోకి ఇష్టారాజ్యంగా డ్రైనేజీ నీరు వదులుతుండడంతో చెరువుమొత్తం కాలుష్య కాసారంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో మురుగునీటితో పాటు తీవ్రమైన దుర్వాసనలు వెదజల్లుతున్న తాజ్ బంజారా చెరువును శుభ్రం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆరాంఘర్ చౌరస్తాలో 2.3 కేజీల గంజాయి స్వాధీనం



**బండ్లగూడ :** ఒడిశా కేంద్రంగా గంజాయిని తీసుకొచ్చి హైదరాబాద్‌లో అమ్మకాలు చేపడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు నిఘా పెట్టి అరెస్టు చేశారు. శంషాబాద్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ఎండెడ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రదీప్ కుమార్, గజన్‌లాల్ ఇద్దరు స్నేహితులు. వీరిద్దరూ కొన్ని రోజులుగా కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించారు. కానీ సరిపడా డబ్బులు రాకపోవడంతో.. అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్మకంపై దృష్టి సారించారు.ఈ క్రమంలో గజన్‌లాల్ ఒడిశా నుంచి గంజాయిని తీసుకువచ్చి హైదరాబాద్‌లోని ప్రదీప్‌కు సరఫరా చేసేవాడు. ప్రదీప్ వాటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి రూ. 150లకు రిటైల్ షాపులలో అమ్మకాలు చేస్తున్నారు. కాగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆదేశాలతో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఫక్రుద్దీన్, మల్లేష్, నెహ్రూ, గణేష్, నిఖిల్, సాయి శంకర్ ఆరాంఘర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గజన్ లాల్, ప్రదీప్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 2.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని మరిన్ని వివరాల కోసం వారిని విచారిస్తున్నారు.

# మాకు హిందీ వద్దు.. తొలగించండి : సీఎం స్టాలిన్



**తమిళనాడు:** తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి హిందీ భాషను తొలగిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీని తప్పనిసరి చేయడం అన్యాయం అని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో స్థానిక భాష అయిన తమిళానికి ప్రాధాన్యత ఇవ్వాలని, హిందీని నిర్బంధంగా అమలు చేయడం అనుచితం అని పేర్కొన్నారు.- తమిళానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్టాలిన్ డిమాండ్తమిళ భాషకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం స్టాలిన్ అన్నారు. హిందీని ప్రోత్సహించడం కన్నా తమిళ భాషాభివృద్ధికి అధిక నిధులను కేటాయించాలని సూచించారు. తమిళ భాష పురాతనమైనదీ, గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్నదని పేర్కొన్న ఆయన, సంస్కృతం మృత భాషగా మారిందని, దానికన్నా తమిళ భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.- బీజేపీకి స్టాలిన్ సవాల్పార్లమెంటులో సెంగోల్ ప్రతిష్ఠించడం వంటి సాంప్రదాయ చర్యలు మాత్రమే కాకుండా వాస్తవంలో తమిళ భాషకు మద్దతు ఇవ్వాలని స్టాలిన్ అన్నారు. హిందీకి సమానంగా అధికార భాషా హోదా కల్పించాలని, దేశంలోని అన్ని ప్రాంతీయ భాషలను గౌరవించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం మాటలు కాకుండా చేతల్లో చూపాలని కేంద్రాన్ని ఆయన సవాల్ చేశారు.- భాషా వివాదంపై కొనసాగుతున్న చర్చభారతదేశంలో భాషాపరమైన వివాదాలు కొత్తవి కావు. హిందీని దేశవ్యాప్తంగా లాగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేసే ప్రయత్నాలను దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్టాలిన్ చేసిన ఈ ప్రకటన మరింత చర్చనీయాంశంగా మారింది. భాషా భేదాలు పక్కన పెట్టి అన్ని భాషలకు సమాన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# కొబోయే భార్యను భయపెట్టే సరదాతో చచ్చిపోయాడు



**హైదరాబాద్ :** సరసం సున్నితంగా ఉండాలి. హద్దులు దాటితే అనూహ్య విషాదానికి కారణమవుతుంది. మన పెద్దోళ్లు అప్పుడెప్పుడో సరసం విరసం కాకూడదంటూ సామెతతో హెచ్చరించారు. కానీ.. అవేమీ పట్టని ఒక క్యాబ్ డ్రైవర్ చేతు లారా తన ప్రాణాన్ని తానే తీసుకున్న షాకింగ్ ఉదంతంగా దీన్ని చెప్పాలి. హైదరాబాద్ మహానగరంలో ఒక క్యాబ్ డ్రైవర్ చేసిన సరదా చర్యతో అతడి ప్రాణాలు పోవటమే కాదు.. రెండు కుటుంబాల్ని తీవ్ర విషాదంలోకి నెట్టేసిన దుస్థితి. ప్రేమించి పెళ్లి చేసుకుంటున్న కాబోయే భార్యను ఉడికించేందుకు.. భయపెట్టేందుకు సరదాగా ఉరి వేసుకుంటున్నట్లుగా చెప్పిన అతడు.. నిజంగానే ఉరితాడుకు బలైన షాకింగ్ ఘటనగా దీన్ని చెప్పాలి.కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్ నగర్ లో ఉండే పాతికేళ్ల ఆదర్శ్ క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తుంటాడు.ఐదేళ్లుగా నల్లకుంటకు చెందిన ఒక యువతిని ప్రేమిస్తున్నాడు. ఇరువురికి ఇష్టం కావటం.. వారిద్దరి ప్రేమను రెండు కుటుంబాల తల్లిదండ్రులు సైతం అంగీకరించారు. దీంతో ఏప్రిల్ లో వీరికి పెళ్లి చేయాలని నిర్ణయించారు. ఇదిలా ఉంటే.. సోమవారం అర్థరాత్రి వేళ కాబోయే భార్యను భయపెట్టేందుకు చేసిన ఒక సరదా చర్యతో ప్రాణాలు కోల్పోయాడు.ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఐరన్ బాక్స్ వైరుతో ఉరేసుకుంటున్నట్లుగా సరదాగా చూపించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఫోటో తీసి ఆమెకు పంపాలని భావించాడు. ఉరి వేసుకుంటున్నట్లుగా చూపించే తరుణంలో పొరపాటున ఐరన్ బాక్స్ వైరు ఆదర్శ్ మెడకు బలంగా బిగుసుకుంది. దీంతో.. ఊపిరి ఆడక చనిపోయాడు. అతడి మరణంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ఐటీ అధికారులకు ఫుల్ పవర్స్.. ఇక వాటిని తనిఖీ చేయవచ్చు



**హైదరాబాద్ :** భవిష్యత్తులో ఆదాయపు పన్ను శాఖ అధికారులకు వ్యక్తిగత డిజిటల్ సమా చారం పరిశీలించే అధికారం లభించనున్నది. సోషల్ మీడియా ఖాతాలు, ఇ-మెయిల్స్, ఆన్లైన్ పెట్టు బడులు, ట్రేడింగ్ అకౌంట్లు తదితర వివరాలను పరిశీలించే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్త ఆదాయపు పన్ను బిల్లులో పొందుపరిచింది.- పన్ను ఎగవేతపై కట్టుదిట్టమైన చర్యలుపన్ను ఎగవేతకు పాల్పడే వ్యక్తులపై మరింత కఠినంగా వ్యవహరించేందుకు ఈ కొత్త నిబంధనలు అమలు కానున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు, నగదు, బంగారం కలిగి ఉన్నట్లు అనుమానం వస్తే, సంబంధిత ఖాతాలను ఐటీ అధికారులు పరిశీలించేందుకు వీలు కల్పించనున్నారు.-లాకర్లు, డోర్లు పగలగొట్టే అధికారం మరింత విస్తరణప్రస్తుతం అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం.. ఐటీ అధికారులకు నిర్దిష్ట స్థాయిలో మాత్రమే పరిశీలన, తనిఖీల హక్కు ఉంది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా పన్ను ఎగవేత జరుగుతోందని అనిపిస్తే, లాకర్లు, డోర్లు పగలగొట్టి కీలక ఆర్థిక పత్రాలను స్వాధీనం చేసుకునే అధికారం ఉన్నది. కానీ, కొత్త ఆదాయపు పన్ను బిల్లు ద్వారా ఈ అధికారాలను మరింత విస్తరించారు. ఇకపై వర్చువల్ డిజిటల్ ప్లాట్ఫారమ్లు, కంప్యూటర్ సిస్టమ్ల్లోకి ప్రవేశించి వివరాలను పరిశీలించే అధికారం కూడా లభించనుంది.- డిజిటల్ సమాచారంపై నిఘాడిజిటల్ యుగానికి అనుగుణంగా రూపొందించిన ఈ మార్పులతో, పన్ను ఎగవేతకు సంబంధించి ఆధారాలు ఉంటే ఇ-మెయిల్స్, బ్యాంక్ ఖాతాలు, ట్రేడింగ్ ఖాతాలు, సోషల్ మీడియా కార్యకలాపాలు తదితర అంశాలను పరిశీలించేందుకు ఐటీ అధికారులకు పూర్తి హక్కు లభించనుంది.- ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి..ఈ కొత్త ఆదాయపు పన్ను బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే, 2026 ఏప్రిల్ 1 నుంచి ఇది అమలులోకి రానుంది. అయితే, ఈ మార్పులు నిజంగా పన్ను ఎగవేతను నిరోధించగలవా? లేక వ్యక్తిగత గోప్యతపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతాయా? అనే అంశంపై భవిష్యత్లో స్పష్టత రానుంది.

# శోభనం రోజు ప్రియుడికి వీడియో కాల్.. కట్ చేస్తే విషాదం



**తమిళనాడు :** ఇప్పటి రోజుల్లో ప్రేమ, పెళ్లి, పెద్దల అంగీకారం వంటి అంశాలు తరచూ చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యంగా ప్రేమించిన వ్యక్తిని కాకుండా పెద్దల నిర్ణయానికి లోబడి వివాహం చేసుకున్న కొందరు, పెళ్లి తర్వాత కూడా తమ మాజీ ప్రియులతో సంబంధాన్ని కొనసాగిం చేందుకు ప్రయత్నించడం వల్ల తీవ్రమైన పరిణామాలు చోటుచేసు కుంటు న్నాయి.ఇలాంటి సంఘటనే తమిళనాడులో సంచలనం సృష్టించింది. 27 ఏళ్ల కలైయారసన్ అనే యువకుడికి ఆర్తి అనే యువతిని ఇచ్చి వివాహం చేశారు. అయితే ఆర్తి పెళ్లికి ముందు మరొకరిని ప్రేమించేది. కానీ పెద్దలు ఆ ప్రేమను అంగీకరించకపోవడంతో ఆమె కలైయారసన్ను వివాహం చేసుకుంది.అయితే పెళ్లి అయిన తొలి రాత్రినుంచే ఆమె భర్తను తిరస్కరించడం ప్రారంభించింది. శోభనం రోజునే ప్రియుడికి వీడియో కాల్ చేసి, ఈ వివాహం తనకు ఇష్టంలేదని స్పష్టంగా తెలిపింది. ఈ వ్యవహారం తెలిసిన కలైయారసన్, ఆర్తిని ఆమె పుట్టింటికి పంపించేశాడు.అయితే కుటుంబ పెద్దలు సముదాయించి, మళ్లీ ఇద్దరిని కలిపే ప్రయత్నం చేశారు. అయితే ఆర్తి మాత్రం తన పద్ధతి మార్చుకోలేదు.ఒకరోజు కలైయారసన్ తలనొప్పిగా ఉందని టీ అడిగాడు. అయితే ఆమె టీ కాకుండా జ్యూస్ తీసుకువచ్చి ఇచ్చింది. మార్పు వచ్చినట్లు అనుకున్న భర్త ఆనందపడ్డాడు. కానీ కొద్దిసేపటికే విషం ప్రభావంతో అతను రక్తం వాంతులు చేసుకోవడం ప్రారంభించాడు.ఆ తర్వాత, షాకింగ్ విషయాన్ని ఆర్తి స్వయంగా వెల్లడించింది. ఆ జ్యూస్లోనే విషం కలిపినట్టు ఒప్పుకుంది. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అతడ్ని పుదుచ్చేరి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కలైయారసన్ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు.

# ఎమ్మెల్యేకు న్యూలిడ్ కాల్.. రికార్డ్ చేసి డబ్బుల డిమాండ్.. పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్ :** సహజంగా మనకు ఒక కాల్ వస్తే ఏం చేస్తాం.. ఎవరో అయ్యుంటారని లిఫ్ట్ చేస్తాం.. నార్మల్ కాల్ అయినా.. వీడియో కాల్ అయినా.. వాట్సాప్ కాల్ అయినా అదే చేస్తాం. అయితే అదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. కొందరు సైబర్ నేరగాళ్లు న్యూలిడ్ కాల్స్ చేసి రికార్డ్ చేసి ఏకంగా ప్రజా ప్రతినిధులనే టార్గెట్ చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఇలా ప్రము ఖులనే టార్గెట్ చేయడం సంచలనమైంది. నేతలు అప్రమత్తంగా లేకపోతే అనర్థాలకు ఇది దారితీయ వచ్చు.తెలంగాణలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా, ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యేనే టార్గెట్ చేస్తూ న్యూలిడ్ వీడియో కాల్ చేసి, బ్లాక్ మెయిల్ చేయడం కలకలం రేపింది. ఈ సంఘటనలో సైబర్ నేరగాళ్లు ఎమ్మెల్యేకు న్యూలిడ్ కాల్ చేసి, స్క్రీన్ రికార్డు చేసిన వీడియోను ఆయనకే పంపి డబ్బులు డిమాండ్ చేశారు.- ఎంఎల్ఏకు న్యూలిడ్ కాల్ - బ్లాక్ మెయిల్తెలంగాణకు చెందిన ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు గుర్తుతెలియని వ్యక్తులు న్యూలిడ్ వీడియో కాల్ చేశారు. అతి కొద్ది సమయంలోనే ఆ వీడియోను స్క్రీన్ రికార్డు చేసి, ఆ తర్వాత ఎమ్మెల్యేకే పంపించారు. డబ్బులు ఇవ్వకపోతే ఈ వీడియోను వైరల్ చేస్తామని బెదిరించారు. ఎమ్మెల్యే స్పందించకపోవడంతో సైబర్ నేరగాళ్లు ఆ వీడియోను ఇతర కాంగ్రెస్ నేతలకు పంపారు.- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేఈ వ్యవహారంపై ఎమ్మెల్యే తాజాగా పోలీసులను ఆశ్రయించారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.-సైబర్ నేరగాళ్ల ఆట కట్టించే చర్యలు అవసరం ఇటీవల కాలంలో న్యూలిడ్ వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేయడం విపరీతంగా పెరిగింది. సామాన్య ప్రజలతో పాటు ప్రముఖ రాజకీయ నాయకులను కూడా టార్గెట్ చేస్తున్నారు. ఈ తరహా సైబర్ నేరాలను అరికట్టడానికి కఠిన చట్టాలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. కాల్ లిఫ్ట్ చేయడం అనేది సర్వసాధారణం.. దాన్నే కేటుగాళ్లు ఆసరాగా చేసుకొని ఈ దారుణాలకు పాల్ప డుతున్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలి.

# పేరుకే పట్టభద్రులు.. ఓటేయటం రాదా? 10 శాతం చెల్లని ఓట్లు?

**కరీంనగర్ :** పేరుకే పట్టభద్రులా అన్నట్లుగా మారింది తాజాగా తెలంగాణలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక. ఈ ఎన్నిక ఫలితాన్ని తేల్చేందుకు ఓట్ల లెక్కింపు వేళ.. ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. ఈ ఎన్నిక కోసం ఓట్లు వేసినోళ్లంతా పీజీలు.. పీహెచ్ డీలు.. కనీసం డిగ్రీ చదివిన వారే. అలాంటి ఓటర్లకు ఓట్లు వేయటం రాదా? అన్నదిప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. దీనికంటే ఆశ్చర్యకరమైన అంశం ఇంకొకటి ఉంది. టీచర్ల ఎమ్మెల్సీల ఎన్నికల్లో ఓట్లు వేసిన టీచర్ల ఓట్లలో కూడా చెల్లని ఓట్లు పెద్ద ఎత్తున ఉండటంతో ముక్కున వేలేసుకునే పరిస్థితి. పల్లలకు పాఠాలు చెప్పే టీచర్లకు తమ ఓటు తాము వేసుకోకపోవటం దేనికి నిదర్శనం? అన్నదిప్పుడుచర్చగా మారింది.కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు 3.55 లక్షల ఓట్లు ఉన్నాయి. వీటిల్లో తాజా ఎన్నికల్లో పోల్ అయిన ఓట్లు 2,52,100 మాత్రమే. అంటే.. దాదాపు 1.03 లక్షల ఓట్లు పోల్ కాలేదు. ఇక.. పోల్ అయిన ఓట్లలో 28వేల ఓట్లు చెల్లనివిగా



గుర్తించారు. అంటే.. దగ్గర దగ్గర 11 శాతం ఓట్లు చెల్లకపోవటం దేనికి నిదర్శనం? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. చదువుకున్నోళ్లు ఓట్లు వేసే విషయంలో తప్పులు చేస్తారా? అన్న సందేహంతో మరోసారి వెరిఫై చేశారు.అప్పుడు కూడా అలాంటి ఫలితమే రావటం గమనార్హం. ఇక.. కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 897 ఓట్లు.. వరంగల్ - ఖమ్మం - నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ పరిధిలోనూ 499 ఓట్లు చెల్లలేదు. పిల్లల కు పాఠాలు చెప్పే టీచర్లు తాము వేయాల్సిన ఓటును కూడా సరిగా వేయకపోవటం దేనికి నిదర్శనం? అన్నదిప్పుడు చర్చగా మారింది. ఇదిలా ఉంటే.. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల వేదన అంతా ఇంతా కాదు.ఎందుకంటే.. ఈ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న పట్టభద్రులు.. టీచర్లు సైతం ఓటు వేసేందుకు డబ్బులు తీసుకున్నట్లుగా చెబుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొందరు అభ్యర్థులు ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పంచినట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో పట్టభద్రుల అభ్యర్థుల ఎన్నికల్లో ఓటర్లకు రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇంతలా ఖర్చు చేస్తే కొందరు ఓటు వేయటానికే వెళ్లకపోవటం.. వేసినోళ్లలో తప్పుగా వేయటం ఏమిటంటూ కొందరు అభ్యర్థులు లబోదిబోమంటున్న పరిస్థితి. ఓటర్ల తప్పులు తమ పాలిట శాపాలుగా మారుతాయన్న ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# చున్నీతో కట్టేసి..గొంతుకోసి.. భర్తను దారుణంగా చంపేసింది!



**హైదరాబాద్ :** సమాజంలో బంధాలు, అనుబంధాలు, అప్యాయతలకు చోటులేకుండా పోతోంది. మనుషులకు ఆర్థిక విషయాలు, లైంగికసంబంధాలే ముఖ్యమైపోతున్నాయి. వీటి మత్తులో పడి కుటుంబ సభ్యులనే హతమారుస్తున్నారు. మొన్న ఓ బడా పారిశ్రామికవేత్తను కంపెనీ బాధ్యతల కోసం సొంత మనవడే దారుణంగా చంపేశాడు. ఇక నిన్న 100 కోట్ల ఆస్తి తనకు రాసివ్వాలని సొంత కొడుకే..నవమోసాలు మోసి కని, పెంచిన తల్లిని హతమార్చాడు. భూముల కోసం అన్నాదమ్ముళ్ల హత్యలు, లైంగిక సంబంధాలతో భర్తలను చంపడం, భార్యలను చంపడం.. నిత్యం సహజమైపోతోంది. క్షణికావేశంలో చేసే తప్పు వారిని కటకటాల వెనక్కి పంపుతుంది. వారి కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. పిల్లలు అనాథలవుతారు. కానీ వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆ క్షణం గురించి మాత్రమే ఆలోచిస్తున్నారు. ఇలాంటి కోవకు చెందిందే హైదరాబాద్ లోని ఓ రియల్టర్ దారుణ హత్య ఘటన.హైదరాబాద్ లోని పాతబస్తీ బండ్లగూడ ఠాణా పరిధిలో మంగళవారం ఓ రియల్టర్ ను సొంత భార్య దారుణంగా చంపేసింది. చాంద్రాయణగుట్ట ఏసీపీ కె.మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..బంజారాహిల్స్ కు చెందిన మసీయుద్దీన్(57) కొన్నేళ్ళ క్రితం షబానాను పెళ్లి చేసుకున్నాడు. ఈమె అతడికి మూడో భార్య. అప్పటికే ఆమెకు సమీర్ అనే కొడుకు ఉన్నాడు. బండ్లగూడ క్రిస్టల్ టౌన్ షిప్ లోని ఓ అపార్ట్ మెంట్ లో రెంట్ కు ఉంటున్న షబానా వద్దకు మసీయుద్దీన్ రోజూ వచ్చి వెళ్లేవాడు. సోమవారం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మంగళవారం ఉదయం మసీయుద్దీన్ మళ్లీ వచ్చాడు. అప్పటికే షబానా, ఆమె కుమారుడు సమీర్, అతడి స్నేహితుడు ఫరీద్ ఇంట్లో ఉన్నారు.వారు పన్నిన ప్లాన్ ప్రకారం షబానా సమీర్ తో కలిసి చున్నీతో మసీయుద్దీన్ చేతులు వెనక్కి విరిచి కట్టేసింది. కాళ్లు సైతం కట్టేసి నోట్లో గుడ్డలను కుక్కింది. ఫరీద్ తో కలిసి గొంతుకోసి హతమార్చింది. రాత్రి బండ్లగూడ పోలీస్ స్టేషన్ లో నిందితులు లొంగిపోయి మసీయుద్దీన్ ను హత్య చేసిన విషయం తెలిపారు.షబానా వివాహేతర సంబంధమే హత్యకు కారణం కావొచ్చని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ విషయం తెలిసి మసీయుద్దీన్ ఆమెతో గొడవకు దిగి ఉండొచ్చని భావిస్తున్నారు. మసీయుద్దీన్ అడ్డు తొలగించుకుంటేనే తన వివాహేతర సంబంధం సాఫీగా సాగుతుందని భావించిన షబానా తన కొడుకు, అతడి ఫ్రండ్ తో కలిసి ఆఘాయిత్యానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. అయితే పూర్తి విషయం పోలీసుల విచారణలో బయటపడనుంది.

# మాజీ సీఎం జగన్ పై స్పీకర్ షాకింగ్ కామెంట్స్.. క్షమించి వదిలేస్తున్నారట..

**అమరావతి :** అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కోరుతున్న వైసీపీ శాసనసభా పక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై స్పీకర్ అయ్యన్న పాత్రుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. తనపై అభియోగాలు, ప్రేలాపణలు, ఆరోపణలు చేస్తున్నజగన్ ను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నట్లు చెప్పారు. 16వ శాసనసభలో ఎమ్మెల్యే అయిన జగన్ తనకు గత ఏడాది జూన్ 24న ప్రతిపక్ష హోదా కోసం లేఖ రాశారని చెప్పారు. ఆ లేఖను అసెంబ్లీలో చదవి వినిపించిన స్పీకర్ వైసీపీ ప్రతిపక్ష హోదాపై సంచలన వ్యాఖ్యలు చేశారు.వైసీపీకి ప్రతపక్ష హోదా ఇచ్చే విషయమై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన వైఖరి స్పష్టం చేశారు. ప్రతిపక్ష హోదా ఇద్దామని భావించినా, తనపై లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై వైసీపీ కోర్టును ఆశ్రయించిందని, తనను, శాసనసభా వ్యవహారాల మంత్రిని ప్రతివాదులుగా చేయాలని కోరిందని సభకు తెలిపారు. అయితే అడ్వొకేట్ జనరల్ కోరిన



మీదట కోర్టు తమను ప్రతివాదులుగా చేర్చలేదని చెప్పారు. ఇక కోర్టులో హోదాపై పిటిషన్ పెండింగులో ఉన్నందున తాను ఏ నిర్ణయం తీసుకోవడం లేదని సభకు నివేదించారు. "ప్రతిపక్ష హోదాపై జగన్ హైకోర్టుకు వెళ్లారు. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు వేచిచూద్దామనుకున్నా, ఇటీవల వైసీపీ ఎమ్మెల్యేలు చేసిన కామెంట్లు నాకు తెలిశాయి. ఎంతటి వారిపైనైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణిలో జగన్ వ్యవహరిస్తున్నారు. వారు చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారి తీస్తున్నాయి. స్పీకర్ దురద్దేశాలు అపాదించడం సభా నియమాల ఉల్లంఘన కిందకి వస్తాయి. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి ఆశించడం తప్పు" అని అయ్యన్న వ్యాఖ్యానించారు."ప్రతిపక్ష హోదాకు సరైన సంఖ్యా బలం ఉండాలని చట్టం చెబుతోంది. 175 మంది సభ్యులు ఉన్న శాసనసభలో కనీసం 18 మంది ఎమ్మెల్యేలు ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా లభించదు. అంటే కనీసం 10 శాతం సభ్యులు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందనే నిబంధనను గతంలో జగనే ప్రస్తావించారు. ఇవన్నీ తెలిసి జగన్ చేసిన ప్రేలాపనలను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నా. అభియోగాలు, ప్రేలాపనలు, బెదిరింపులతో జగన్ నాకు గత ఏడాది జూన్ 24న లేఖ రాశారు. మరోవైపు హైకోర్టును ఆశ్రయించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# యావత్ ప్రపంచమే లావెక్కిపోతోంది.. మన దేశంలో ఎందరంటే?

**అమెరికా:**ఆ దేశం ఈ దేశం అన్న తేడా లేకుండా యావత్ ప్రపంచమే లావెక్కిపోతుందన్న కొత్త నిజాన్ని గుర్తించిందో అధ్యయనం. చిన్నా.. పెద్దా అన్న తేడా లేకుండా అన్ని వయస్కుల వారిని ఈ ఊబకాయం ఇబ్బంది పెట్టెస్తోంది. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో సగానికి పైగా వయోజనులు ఊబకాయులుగా మారారని.. 2050 నాటికి అంటే మరో పాతికేళ్లకు ఇది కాస్తా 57 శాతానికి దాటేస్తుందన్నఅంచనా వేశారు.ప్రముఖ జర్నల్ గా పేరున్న లాన్సెట్ 200 దేశాలకు చెందిన డేటాను విశ్లేషించి ఈ రిపోర్టును సిద్ధం చేసింది. గడిచిన పదేళ్ల కాలంలో అల్పాదాయ దేశాల్లోనూ ఊబకాయం వేగంగా పెరుగు తోందని.. దీని కట్టడికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అమెరికాలోని వర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ కు చెందిన ప్రొఫెసర్ ఇమ్మాన్యుయేల్ నాయకత్వంలో ఈ రీసెర్చ్ జరిగింది. ఊబకాయుల సంఖ్య 1990తో పోలిస్తే ఇప్పుడు రెట్టింపుగా



ఉన్నట్లు గుర్తించారు.2021 నాటికి ప్రపంచ వయోజనుల్లో సగం మంది ఊబకాయులుగా మారారు. 25 ఏళ్లు.. అంతకు పైబడిన వారిలో ఏకంగా 100 కోట్ల పురుషులు.. 111 కోట్ల మంది మహిళలు అధిక బరువుతో బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. ఇదే ట్రెండ్ కొనసాగితే 2050 నాటికి వయోజనుల్లో ఊబకాయుల సంఖ్య పురుషుల్లో 57.4 శాతం.. స్త్రీలలో 60.3 శాతానికి పెరగొచ్చని చెబుతున్నారు.1990 నుంచి 2021 నాటికి పిల్లలు.. టీనేజర్లలో ఊబకాయులు 8.8 శాతం నుంచి 18.1 శాతానికి పెరిగారు. 20 - 25 మధ్య వయసు యువతలో 9.9 శాతం నుంచి 20.3 శాతానికి పెరిగినట్లుగా తేల్చారు. ఊబకాయుల సంఖ్య చైనాలో 2050 నాటికి 62.7 కోట్లు కాగా.. భారత్ లో 45 కోట్లు .. అమెరికాలో 21.4 కోట్లకు చేరనున్నట్లుగా అంచనా వేశారు. ఆఫ్రికా దేశాల్లో అయితే ఇది 250 శాతానికి పెరిగి 52.2 కోట్లకు చేరుతుందని తేల్చారు. ఊబకాయం పెరగటం ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు సవాలుగా చెబుతున్నారు. ఆ దేశం.. ఈ దేశం అన్న తేడా లేకుండా అన్ని దేశాల్లోనూ ఊబకాయం సమస్య అంతకంతకూ పెరగటం ఆందోళనకు గురి చేసే అంశంగా చెబుతున్నారు.

# కుంభమేళాతో రూ.30 కోట్లు సంపాదించిన కుటుంబం



**ఉత్తరప్రదేశ్ :**ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా అద్భుత విజయాన్ని సాధిం చింది. ఇది ఆధ్యాత్మికతకే కాదు, ఆర్థికంగా కూడా భారీ లాభా లను అందించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్ల డించిన వివరాల ప్రకారం, ఈ కుంభమేళా ద్వారా ఓ కుటు ంబం ఏకంగా రూ.30 కోట్లు సంపాదించింది. ఈ వార్త రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వెలుగులోకి వచ్చింది.-కుంభమేళా యొక్క ఆర్థిక ప్రభావం2025-26 బడ్జెట్ చర్చ సందర్భంగా సీఎం యోగి మాట్లాడుతూ 130 పడవలు కలిగిన ఓ కుటుంబం కుంభమేళాలో రూ.30 కోట్లు సంపాదించిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల విమర్శలను ఖండిస్తూ, పడవ నడిపే వారు రోజుకు రూ.50,000 నుంచి రూ.52,000 వరకు సంపాదించారని వివరించారు. 45 రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవంలో ఒక్క నేరం కూడా జరగలేదని, భద్రతా ఏర్పాట్లు మెరుగ్గా నిర్వహించామని సీఎం స్పష్టం చేశారు.-భక్తుల ప్రవాహం - భారీ ఆదాయం కుం భమేళా జనవరి 13న ప్రారంభమై ఫిబ్రవరి 26న మహా శివరాత్రి రోజున ముగిసింది. మొత్తం 66 కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు విచ్చేసి పవిత్ర స్నానాలు చేశారు. విదేశాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీని ఫలితంగా మొత్తం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిగాయి. హోటళ్లు, రైళ్లు, టూరిజం, వ్యాపారం అన్నీ భారీ లాభాలను చవిచూశాయి.-అంతర్జాతీయ గుర్తింపుఈ మహాకుంభమేళా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ప్రపంచవ్యాప్తంగా పత్రికలు, టెలివిజన్ ఛానెళ్లు, డిజిటల్ మీడియా ఈ పండుగను విస్తృతంగా ప్రసారం చేశాయి. భక్తులు మానసిక, ఆధ్యాత్మిక శాంతిని పొందడమే కాకుండా, వ్యాపార, పర్యాటక రంగాలు కూడా అభివృద్ధి చెం దాయి.-మహా కుంభమేళా - అద్భుత విజయగాథ కుంభ మేళా భారతీయ సంస్కృతిని, భక్తుల నిబద్ధతను ప్రతిబింబించే గొప్ప పండుగ. ఇది ఆధ్యాత్మికతకు మాత్రమే పరిమితం కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ మద్దతుగా నిలిచింది. భద్రత, శాంతి, విజయవంతమైన నిర్వహణతో ఈ కుంభమేళా చరిత్రలో మరో నిలిచింది.

# సోము విష్ణు మాధవ్ బీజేపీలో ఎవరికి చాన్స్ ?

**అమరావతి :**ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల ముచ్చట మొదలైంది. పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసి ఫలితాలు వచ్చాయి. టీడీపీ రెండు స్థానాలలో బంపర్ మెజారిటీని సాధించింది. దాంతో టీడీపీ కూటమి చూపు ఇపుడు ఎమ్మెల్యే కోటాలో జరిగే అయిదు ఎమ్మెల్సీ ఎన్నికల మీద పడింది. అసెంబ్లీలో టీడీపీ కూటమికి ఉన్న బలాలను బట్టి చూస్తే కనుక కచ్చితంగా ఐదు సీట్లూ కూటమికే వశం అవుతాయన్నది వేరేగా చెప్పాల్సింది లేదు.దీంతో ఈ అయిదింటిలో ఒకదానికి జనసేనకు ఇస్తున్నారు. మరో సీటు విషయంలో బీజేపీ నుంచి రాయబారాలు సాగుతున్నాయని అంటున్నారు. బీజేపీకి శాసనమండలిలో ఒక్క సభ్యుడూ లేరన్నది కూటమి పెద్దల దృష్టికి తెస్తున్నారు. ఈ సీటు కేటాయించాల్సిందే అన్నది ఒత్తిడిగా ఉంది. అలా చేసినా టీడీపీకి మూడు ఎమ్మెల్సీ సీట్లు ఉంటాయి. మిత్రులకు న్యాయం చేసినట్లు అవుతుంది.గతంలో కూడా రెండు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయితే టీడీపీ జనసేన చెరొకటి తీసుకున్నాయి. అపుడు బీజేపీకి ఏమీ ఇవ్వలేదు. నామినేటెడ్ పదవులలో బీజేపీకి పెద్దగా నంబర్ దక్కింది లేదని అంటున్నారు. దాంతో ఎమ్మెల్సీ పోస్టు విషయంలో కమల నాధులు చాలా ఒత్తిడి పెడుతున్నారని అంటున్నారు .ఇదిలా ఉంటే బీజేపీ నుంచి ప్రధానంగా మూడు పేర్లు ఎమ్మెల్సీ రేసులో వినిపిస్తున్నాయి. ఏపీ బీజేపీ మాజీ ప్రెసిడెంట్ సోము వీర్రాజు ఇందులో ప్రధానమైనది. ఆయనకు అనపర్తి సీటు ఇచ్చినట్లే



ఇచ్చి లాగేసుకున్నారని అంటున్నారు. ఆయన కోరిన చోట ఇవ్వలేదని ఆయన అలిగారని ప్రచారంలో ఉంది. మొ త్తానికి ఎమ్మెల్యే కావాల్సిన టైం లో బ్యాడ్ లక్ సోము వీర్రాజుకు దెబ్బేసింది.పైగా ఆరెస్సెస్ నేపథ్యం నుంచి ఉన్న నాయకుడు కేంద్ర బీజేపీ పెద్దలతో పరిచయాలతో ఆయన ఎమ్మెల్సీ ఆశిస్తున్నారు అని అంటున్నారు. గతంలో కూడా ఒకసారి ఆయన ఎమ్మెల్సీగా 2015 నుంచి 2021 దాకా పనిచేశారు. అపుడు కూడా టీడీపీ మద్దతుతోనే నెగ్గారు. ఈసారి కూడా అదే లక్ కోరుకుంటున్నారు. అయితే ఆయన బీజేపీ ప్రెసిడెంట్ గా ఉన్న కాలంలో టీడీపీ పట్ల కొంత వ్యతిరేక ధోరణిని అవలంబించారు అన్న చర్చ ఉంది.అంతే కాదు టీడీపీతో పొత్తుకు ఆయన వ్యతిరేకమన్న భావజాలాన్ని కలిగి ఉన్నారని అంటున్నారు. దాంతో ఆయనకు ఎంతవరకూ ఎమ్మెల్సీ విషయంలో ప్రయారిటీ ఇస్తారు అన్నది చూడాల్సి ఉంది. ఇక రాయలసీమ జిల్లాలకు చెందిన నేత విష్ణువర్ధన్ రెడ్డి. ఈయన కూడా సీనియరే. అనంతపురానికి చెందిన ఈయన ఎంపీ కానీ ఎమ్మెల్యే కానీ కూటమి పొత్తులలో భాగంగా కోరుకున్నారు. కానీ దక్కలేదు. ఇపుడు ఎమ్మెల్సీ అయినా ఇస్తారని ఆయన అనుచరులు ఆశపడుతున్నారు. ఆయనకు కేంద్ర పెద్దల మద్దతు ఉంది. కానీ టీడీపీ వ్యతిరేక భావజాలం ఆయనకు ఉందని ఒక ప్రచారం ఉంది ఇదే మైనస్ అవుతుందా అన్న చర్చ సాగుతోంది.

ఇక విశాఖపట్నానికి చెందిన పీవీఎన్ మాధవ్ సైతం రేసులో ఉన్నారు. ఈయన బీసీ వర్గానికి చెందిన వారు. అలాగే ఉత్తరాంధ్ర వాసి. ఇక ఆయన గతంలో టీడీపీ మద్దతుతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. ఆయన సౌమ్యుడు, వివాదరహితుడు, పైగా టీడీపీతో కలసి పనిచేయడానికి ఆయన అనుకూలంగా ఉంటారు అన్నది కూడా ఉంది. ఆయనకు బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మద్దతు ఉందని అంటున్నారు.దీంతో చంద్రబాబు సైతం ఆయన అభ్యర్థిత్వం పట్ల మొగ్గు చూపిస్తున్నారు అని అంటున్నారు. బీజేపీకి ఒక సీటు ఇవ్వాల్సి వస్తే ఎమ్మెల్సీ అయ్యేది కచ్చితంగా పీవీఎన్ మాధవ్ అని అంటున్నారు. మిగిలిన ఇద్దరి విషయంలో మాత్రం కాస్తా ఆలోచించాల్సిందే అంటున్నారు

# ఆ దేశ పార్లమెంట్ లో పొగ బాంబులు విసిరిన ప్రతిపక్షం

**అమరావతి :**వీధి పోరాటానికి మించిన దారుణ పరిస్థితులు సెర్బియా పార్లమెంట్ లో చోటు చేసుకున్నాయి. ప్రతిపక్ష సభ్యులు అధికార సభ్యుల మీద స్మోక్ బాంబులు విసరటం షాకింగ్ గా మారింది. అదే సమయంలో.. ఈ స్మోక్ బాంబులు తగిలిన సభ్యుల్లో ముగ్గురు ఎంపీ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విశ్వవిద్యాలయాలకు మరిన్ని నిధులు కేటాయించే అంశంపై జరగాల్సిన ఓటింగ్ ను ప్రతిపక్షాలు బలంగా వ్యతిరేకించాయి.ఈ క్రమంలో అసాధారణ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ సమావేశం అక్రమమని.. ప్రధానమంత్రి మిలోస్ వుసెవిక్.. ఆయన ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు సభలో ఏకంగా స్మోక్ బాంబులు విసరటం సంచలనంగా మారింది. సమావేశం మొదలైన



అరగంటలోనే ప్రతిపక్ష సభ్యులు.. ఈలలు.. కేకలతో పార్లమెంట్ హౌస్ దద్దరిల్లింది.అధికార.. విపక్ష సభ్యుల మధ్య మొదలైన వాగ్వాదం తర్వాత ముష్టిఘాతాలు కురిపించుకున్నారు. ఆపై కోడిగుడ్లు.. స్మోక్ బాంబులు.. వాటర్ బాటిళ్లు విసిరేసుకోవటంతో పరిస్థితి గందరగోళంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ లు బయటకు వచ్చాయి. ప్రతిపక్షం ఉగ్రవాద ముఠాగా మారిందని స్పీకర్ అనా బిర్నాబిక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ లోపల అసాధారణ పరిస్థితులు నెలకొన్న సమయంలోనే వెలుపల ప్రతిపక్ష మద్దతుదారులు ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలు దేశంలో రాజకీయ సంక్షోభానికి దారి తీయొచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.గత ఏడాది నవంబరులో కాంక్రీట్ నిర్మాణం కూలి 15 మంది చనిపోయారు. మరికొన్ని ఉదంతాలు చోటుచేసుకున్నాయి. ఈ పరిణామాలన్నింటిని పేర్కొంటూ దేశంలో అవినీతి పెరిగిందన్న ఆగ్రహం విద్యార్థుల్లో ఎక్కువ అవుతోంది.

# రూ.29 వాటర్ బాటిల్ అమ్మారని రూ.27.27 లక్షల ఫైన్



**కాకినాడ :**మీరు చదివింది కరెక్టే. కక్కుర్తికి పోయి రూ.20 వాటర్ బాటిల్ ను రూ.29 చొప్పున అమ్మిందో హైదరాబాద్ కు చెందిన రెస్టారెంట్. దీనిపై సదరు వినియోగదారులు కోర్టును ఆశ్రయిం చటంతో సదరు హొటల్ కు దిమ్మ తిరిగి మై ండ్ బ్లాక్ అయ్యే తీర్పును ఇచ్చింది. ఇంతకూ జరిగిందేమంటే..కాకినాకు చెందిన కుసుమ కల్యాణ్ 2023 డిసెంబరులో హైదరాబాద్ కు వచ్చారు. ఆయన నగర శివారు బోడుప్పల్ లోని హొటల్ ట్యూలిప్స్ గ్రాండ్ కు వెళ్లారు.అక్కడ బిర్యానీలు.. మూడు వాటర్ బాటిళ్లు కొనుగోలు చేవారు. ఒక్కో వాటర్ బాటిల్ కు రూ.29చొప్పున వసూలు చేశారు. రూ.20 బాటిల్ రూ.29 ఏమిటని ప్రశ్నించగా సానుకూలంగా స్పందింలేదు. దీంతో..

తన న్యాయవాది ద్వారా నోటీసులు పంపినా స్పందించలేదు. దీంతో..కాకినాడవినియోగదారుల కమిషన్ ను 2024లో ఆశ్ర యించారు.ఈ కేసును విచారించిన కాకినాడ వినియోగదారు కమిషన్ అధ్యక్షుడు రఘుపతి వస ంత్ కుమార్, సభ్యులు చొక్కా సుశీ, చాగంటి నాగేశ్వ రరావులు షాకింగ్ తీర్పును ఇచ్చారు. ఫిర్యా దుదారుకు హొటల్ యాజమాన్యం నష్టపరి హారంగా రూ25 వేలు ఇవ్వాలని.. ఖర్చులకు రూ.2 వేలుచెల్లించాలని పేర్కొన్నారు. చివర్లో మరో ట్విస్టు ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి స హాయ నిధికి రూ.27 లక్షలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో బాటిల్ మీద రూ.9 కక్కుర్తికి చెల్లించాల్సిన మూల్యానికి సంబంధించిన తీర్పు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# తెలంగాణా మహిళలకు అదిరిపోయే శుభవార్త.. మహిళాసంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు!



**హైదరాబాద్ :**మహిళా దినోత్సవం సందర్భంగా రేవంత్ సర్కార్ మహిళలకు శుభవార్త చెప్పింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇప్పటికే మహిళలకు ఉపాధి కల్పించడానికి పలు నిర్ణయాలను తీసుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం రైల్వే స్టేషన్ లో మహిళా సంఘాల ఉత్పత్తులకు స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకొని మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులుఇందులో భాగంగా మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులను ఇవ్వనుంది. ఆ తరువాత మిగిలిన మండల సమాఖ్యలకు కూడా 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. దీనికోసం ప్రతి నెల ఒక్కొక్క ఆర్టీసీ అద్దె బస్సు కు అద్దె రూపంలో 77,220 రూపాయలను చెల్లించనుంది తెలంగాణ ఆర్టీసీ. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.దేశంలోనే తొలిసారిదేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సులను నిర్వహించాలనే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం పైన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి 8వ తేదీన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఇందులో భాగంగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు.సీఎం చేతుల మీదుగా మహిళా దినోత్సవం నాడు ప్రారంభంమొదటి విడతలో 50 బస్సులను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభిస్తారు. మొదటి దశలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాలలో మహిళ సంఘాలకు ఆర్టీసీ బస్సులను కేటాయిస్తారు. మహబూబ్నగర్, కరీంనగర్ లలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసే ఈ 150 బస్సులను నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నారు.మహిళాసంఘాల పేరుతో బస్సులు కొని, ఆర్టీసీలో అద్దెకు

దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను రూపొందించి ఆర్టీసీ ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించింది. బస్సుల కొనుగోలు ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు మొదలైన అంశాల పైన సమగ్ర నివేదికను రూపొందించింది. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ నేపథ్యంలో ఇందులో భాగంగా మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలని, వారు కొనుగోలు చేసే బస్సులను అద్దెకు తీసుకోవాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.

# మామునూరు ఎయిర్ పోర్ట్ భూములపై హై టెన్షన్.. కొండా సురేఖకు రైతుల అల్టిమేటం!

**వరంగల్ :**వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మామునూరు ఎయిర్పోర్ట్ పైన రగడ కొనసాగుతుంది. ఇప్పటికే మామునూరు ఎయిర్ పోర్ట్ ను సాధించిన ఘనత తమదేనని కాంగ్రెస్, బిజెపి క్రెడిట్ వార్ కు దిగితే తాజాగా మామునూరు ఎయిర్పోర్టుకు భూములు ఇచ్చిన రైతులు మళ్లీ ఆందోళన బాట పట్టారు.ఎయిర్ పోర్ట్ భూముల రైతుల ఆందోళనమామునూరు ఎయిర్పోర్టుకు సంబంధించిన పనులలో భాగంగా నిన్న రెవెన్యూ అధికారులు భూముల సర్వేకు వెళ్లగా వారిని అడ్డుకున్న రైతులు నిరసన చేపట్టారు. జై జవాన్ జై కిసాన్ అంటూ రోడ్డెక్కి నినాదాలు చేసిన రైతులు తమకు న్యాయం జరిగేదాకా భూముల సర్వేకు ముందుకు కదలనివ్వమని అడ్డుకున్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటు ప్రకారం తమకు పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.న్యాయం జరిగే దాకా భూములివ్వం అంటున్న రైతులు ముఖ్యంగా నక్కలపల్లి, గుంటూరు పల్లి, గాడి పల్లి, నల్లకుంట గ్రామాలకు చెందిన రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు దీంతో పోలీసులు భారీగా మోహరించి రైతులు ధర్నాకు ఎటువంటి



అనుమతి లేదని వె ంటనే ఆందోళన విరమించాల్సిందిగా సూచించారు. దాదాపు 200 మంది రైతులు తమకు న్యాయం జరిగే వరకు ఎయిర్పోర్టుకు భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు.కొండా సురేఖ హామీని ప్రశ్నిస్తున్న రైతులుఇక ఎయిర్ పోర్ట్ భూసేకరణ పై గతంలో కొండా సురేఖ సమావేశాన్ని నిర్వహించి రైతులకు మార్కెట్ రేటు ప్రకారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని, మామునూరు ఎయిర్పోర్ట్ చుట్టుపక్కల ఐదు కోట్లకు పైగా ధర పలుకుతుందని, దాని ప్రకారమే అన్నదాతలకు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

పరిహారం చెల్లించకపోతే అదే ధర ఉన్న వ్యవసాయ భూములు తమకు తిరిగి ఇవ్వాలని వారు కోరుతున్నారు.కొండా సురేఖకు ఎయిర్ పోర్ట్ భూముల విషయంలో రైతుల అల్టిమేటంఇక హామీ ఇచ్చిన ప్రకారంగా కొండా సురేఖ ఎమ్మెల్యేలు మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే భూములు ఇచ్చే ప్రసక్తే లేదని అల్టిమేటం జారీ చేశారు. ఇక విమానాశ్రయం పునరుద్ధరణలో భాగంగా నక్కలపల్లి రహదారిని క్లోజ్ చేస్తున్నారని తమకు ప్రత్యామ్నాయంగా మరో రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

# విమానంలో మహిళకు గుండెపోటు.. శంషాబాద్ లో ఎమర్జెన్సీ ల్యాండింగ్



**హైదరాబాద్:** అంతర్జాతీయ సంస్థ విమానంలో ప్రయాణిస్తున్న మహిళ ఆకస్మికంగా గుండెపోటుకు గుర య్యారు.. ఫ్లైట్ అటెండెంట్ గుర్తించి వెంటనే సమాచారాన్ని పైలెట్ కు అం దించారు. దీంతో అత్యవసర ల్యాం డింగ్ కోసం శంషాబాద్ విమా నాశ్రయ అధికారులను పైలెట్ అభ్య ర్థించారు.అనుమతి రావడంతో విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. అక్కడే సిద్ధంగా ఉన్న అంబులెన్స్ లో ఎయిర్ పోర్టులోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మహిళ మృతిచెందింది. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# టన్నెల్ ప్రమాదం వీడని ఉత్కంఠ
## రెస్క్యూ ఆపరేషన్ లో జరుగుతుందిదే



**శ్రీశైలం:**శ్రీశైలం ఎడమ గట్టు కెనాల్ సొరంగం పైకప్పు కూలి జరిగిన ప్రమాద ఘటనలో ఇప్పటికీ అందులో చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ తెలియలేదు. ఘటన జరిగి నేటికి 12వ రోజు. కేంద్ర రాష్ట్ర బృందాలు పెద్ద ఎత్తున సహాయక చర్యలకు దిగినప్పటికీ ఇప్పటివరకు ప్రమాద ఘటనలో చనిపోయిన వారి ఆచూకీ దొరకలేదు. టన్నెల్ లోపల నీటిఊట పెద్ద ఎత్తున వస్తూ ఉండడం వల్ల ఇది సహాయక చర్యలకు అవరోధంగా మారుతుంది.రెస్క్యూ ఆపరేషన్ లో అడుగడుగునా ఇబ్బందులుబురద, మట్టిని తొలగిస్తున్నప్పటికీ మళ్లీ అవి తిరిగి పేరుకుంటున్నాయి. మట్టిని సొరంగంలో 12వ కిలోమీటర్ వరకు తరలించాల్సి రావడం, పైకప్పు కూలిన చోటు నుండి మట్టిని తరలించటానికి అడ్డుగా విరిగిపోయిన టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలు ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్న సిబ్బందికి ఇది భారంగా మారింది. ప్రస్తుతం ఒక కన్వేయర్ బెల్టు అందుబాటులోకి వచ్చింది.ఈ ఏడాదిలో ఈ రాశులను కోటీశ్వరులుగా చేస్తున్న రాహువు

కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకిసొరంగంలో పైకప్పు కూలిన ప్రదేశంలో ధ్వంసమైన కన్వేయర్ బెల్టు మరమ్మతులు నేడు పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ రెండు కన్వేయర్ బెల్టులు పూర్తిస్థాయిలో పనిచేస్తే సహాయక చర్యలు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంటుంది. మట్టి, బురద, టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను బయటకు తీసుకురావడం సులభతరం అవుతుంది.జాగిలాలతో కార్మికుల జాడ కోసం అన్వేషణ.. కొనసాగుతున్న తవ్వకాలుఇక కార్మికుల జాడను గుర్తించడం కోసం జాగిలాలతో అన్వేషణ చేపట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. రాడార్ టెక్నాలజీ ద్వారా మెత్తని భాగాలు ఉన్నాయని గుర్తించినచోట ఆరు మీటర్ల ఎత్తున మట్టి పేరుకుపోవడంతో అడుగున ఉన్న వారిని జాగిలం గుర్తించలేకపోతున్నట్టు సమాచారం. జిపిఆర్ సహాయంతో ఐదు అనుమానిత ప్రదేశాలను గుర్తించి తవ్వకాలు చేపట్టినా, రెండు అనుమానిత ప్రదేశాలలో నిరాశ మిగిలింది.భూకంపాలపై అధ్యయనం చేస్తున్న నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీమిగిలిన మూడు చోట్ల ప్రస్తుతం తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇక ఒకచోట కుళ్ళిన వాసన రావడంతో అక్కడ తవ్వకాలను ముమ్మరం చేశారు రెస్క్యూ టీం. ఇదిలా ఉంటే టన్నెల్ కూలిన ప్రాంతంలో భూ ప్రకంపనలకు అవకాశం ఉందా అన్న అంశం పైన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ అధ్యయనం చేస్తుంది. ఇప్పటికే సొరంగాన్ని సందర్శించిన ఈ బృందం దీనిపైన అధ్యయనం చేసే రిపోర్ట్ ఇవ్వనుంది.మృత దేహాల వెలికితీతకు ఇంకా సమయంమరోవైపు సహాయక చర్యల పురోగతిపై డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సమీక్ష నిర్వహించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఏది ఏమైనా తాజా పరిస్థితులను బట్టి ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది మృతదేహాలను బయటకు తీయడానికి మరో రెండు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.

# వెనక్కు తగ్గిన సాయిరెడ్డి రీ ఎంట్రీ, అక్కడే ట్విస్ట్

**అమరావతి :**ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఢిల్లీ - అమరావతి కేంద్రంగా కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి మూడు పార్టీలు రాజ్యసభ .. ఎమ్మెల్సీ స్థానాల్లో షేరింగ్ తో ముందుకు వెళ్తున్నాయి. ఇక, వైసీపీ ముఖ్య నేతగా వ్యవహరించిన సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు చోటు చేసుకుంటున్న తాజా సమీకరణాల వేళ సాయిరెడ్డి అడుగులు ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఢిల్లీ కేంద్రంగా కొత్త వ్యూహంతో సిద్దం అవుతున్నట్లు సమాచారం.మారుతున్న లెక్కలువిజయ సాయిరెడ్డి నాడు వైఎస్ .. ఆ తరువాత జగన్ వద్ద కీలకంగా వ్యవహరించారు. వైసీపీ తొలి రాజ్యసభ సభ్యుడుగా పని చేసారు. 2024 ఎన్నికల ఫలితం తరువాత చోటు చేసుకున్న వరుస పరిణామాలతో సాయిరెడ్డి ఆకస్మిక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ రాజ్యసభ పదవితో పాటుగా పార్టీకి రాజీనామా చేసారు. జగన్ ఆ తరువాత సాయిరెడ్డి రాజీనామా పైన కీలక వ్యాఖ్యలు చేసారు. రాజకీయాల్లో ఉన్న వారికి విలువలు ఉండాలని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ పైన సాయిరెడ్డి సైతం స్పందించారు. తాను వ్యవసాయం చేసుకుం టానని.. ఏ పార్టీలో చేరే అవకాశం లేదని తేల్చి చెప్పారు. దీంతో, సాయిరెడ్డి ఇక రాజకీయాలకు దూరంగా ఉంటారని డిసైడ్ అయిపో యారు. సాయిరెడ్డి నెక్ట్స్ స్టెప్రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన తరువాత సాయిరెడ్డి పీసీసీ చీఫ్ షర్మిల తో భేటీ అయ్యారు. ఆ సమయంలో తన



పైన చేసిన వ్యాఖ్యలు వెనుక కారణాలను తనకు వివరించి నట్లు షర్మిల వివరించారు. ఇక.. రాష్ట్ర రాజకీయాలకు దూరంగా ఉంటున్న సాయిరెడ్డి తాజాగా రాజ్యసభ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న ఉప రాష్ట్రపతి ధన్ కర్ హైదరాబాద్ కు వచ్చిన సమయంలో ప్రత్యక్షం అయ్యారు. సాయిరెడ్డికి ఆయన సైతం ప్రాధాన్యత ఇచ్చారు. సాయిరెడ్డి ఆకస్మికంగా ఈ పర్యటనలో ప్రత్యక్షం అవ్వటం ద్వారా కొత్త చర్చ తెర మీదకు వచ్చింది. సాయిరెడ్డి కి బీజేపీలోని ముఖ్య నేతలతో ఉన్న సత్సం బంధాలు చర్చకు వస్తున్నాయి.ఇప్పుడు ఢిల్లీ కేంద్రంగా కొత్త చర్చ జరుగుతోంది. సా యిరెడ్డి తిరిగి రాజకీయంగా జూన్ నెల నుంచి యాక్టివ్ కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే, వైసీపీ నుంచి కాకుండా బీజేపీలోకి సాయిరెడ్డి ఎంట్రీ ఇవ్వబోతున్నారనేది ఈ ప్రచారం సారా ంశం. 2019 ఎన్నికల ముందు.. ఆ తరువాత బీజేపీ - వైసీపీ మధ్య వారధిగా సాయిరెడ్డి వ్యవహరించారు. ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లుగా సాయిరెడ్డి బీజేపీకి దగ్గరైతే వైసీపీతో ఎలాంటి సంబంధాలు కొనసాగిస్తారనే చర్చ మొదలైంది.

వైసీపీలో కీలకంగా వ్యవహరించిన సాయిరెడ్డి వచ్చే ఎన్నికల నాటికి రాజకీయంగా యాక్టివ్ అవ్వటం ఖాయమని.. అయితే, ఏ పా ర్టీలో ఉంటారు.. ఎలాంటి పాత్ర పోషిస్తారనేదే తేలాల్సి ఉందనే చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో కొనసాగుతోంది.

# 'అన్నదాత సుఖీభవ' వారికే అర్హతలు, ముహూర్తం ప్రకటన

**అమరావతి :**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం వెల్లడించింది. తాజాగా ఏపీ బడ్జెట్ లో రైతుల కోసం హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కోసం నిధులు కేటాయించారు. ఈ పథకం అమలు విషయంలో ఉన్న సందేహాలకు సమాధానంగా ప్రభుత్వం శాసన మండలి వేదికగా కీలక ప్రకటన చేసింది. అర్హులైన ప్రతీ రైతుకు ఈ పథకం కింద నిధులు జమ అవుతాయని మంత్రి అచ్చెన్నా యుడు ప్రకటించారు. ఈ పథకం అమలు ముహూర్తంతో పాటుగా విధి విధానాల పైనా మంత్రి స్పష్టత ఇచ్చారు.ప్రభుత్వం క్లారిటీవ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు అన్నదాత సుఖీభవ పథకం అమలు పైన క్లారిటీ ఇచ్చారు. కూటమి నేతలు ఎన్నికల సమయంలో ప్రతీ రైతుకు రూ 20 వేలు చొప్పున ఆర్దిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత తాజాగా ప్రవేశ పెట్టిన 20 25-26 వార్షిక బడ్జెట్ లో ఈ పథకం కోసం నిధులు కేటాయించారు. గతంలో వైసీపీ హయా ంలో రైతు భరోసాగా అమలు చేసిన పథ కానికి అన్నదాత సుఖీభవగా పేరు మార్పు చేసిన కూటమి ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్ లో ఇందు కోసం రూ 9,400 కోట్లు ప్రతిపా దించింది. కావాల్సిన మొత్తం కంటే తక్కువగా నిధులు కేటాయించారని వైసీపీ ఆరోపిస్తోంది. ఇప్పుడు




మంత్రి అచ్చెన్నా యుడు ఈ పథకం అమలు గురించి వివరించారు.అన్నదాత సుఖీభవ పథకం కేంద్రం అందిస్తున్న పీఎం కిసాన్ తో కలిపి అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో, పీఎం కిసాన్ కింద అందించే రూ 6 వేలు మినహాయించి రూ 14 వేలు చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు నిర్ణయించింది. మూడు విడతల్లో ఈ నిధులు జమ చేయాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు ఈ పథకం రానున్న మే నెలలో ప్రారంభిస్తామని ప్రకటించారు. అర్హత కలిగిన రైతులందరికి రూ. 20 వేల నగదు అందజేస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అమలుపై విధి విదానాలు ఖరారు చేస్తున్నట్లు వెల్లడించారు.మే నెలలో అమలుప్రభుత్వం చేసారు.

# ఏం గట్స్ అమ్మా నీవి.. అమెరికానే హెచ్చరించిన కిమ్ సోదరి



**కొరియా /అమెరికా :** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్, అమెరికా , దాని మిత్ర దేశాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తమ దేశంపై కవ్వింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. తామూ కూడా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవచ్చని, ఆయుధ పరీక్ష కార్యకలాపాలను మరింత తీవ్రతరం చేస్తామని ఆమె పేర్కొన్నారు. దక్షిణ కొరియా-అమెరికా సంయుక్త సైనిక విన్యాసాలు , ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగాల నేపథ్యంలో కొరియా ద్వీపకల్పంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నడుమ కిమ్ యో జోంగ్ చేసిన ఈ ప్రకటనలు మరింత కలకలం రేపుతున్నాయి.దక్షిణ కొరియా , అమెరికా సైనిక విన్యాసాలను ఉత్తర కొరియా ఎల్లప్పుడూ తమపై దాడికి సన్నాహాలుగా పరిగణిస్తుంది. ఇటీవల దక్షిణ కొరియాలోని బుసాన్ పోర్టులో అమెరికా విమాన వాహక నౌకను మోహరించడం కిమ్ ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. దీనిపై కిమ్ యో జోంగ్ తీవ్రంగా స్పందించారు. "అమెరికాలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ఉత్తర కొరియాపై రాజకీయంగా , సైనికంగా రెచ్చగొట్టే చర్యలను ముమ్మరం చేసింది. ఇది గత బైడెన్ ప్రభుత్వం అనుసరించిన శత్రుత్వ విధానాన్నే కొనసాగిస్తోంది" అని ఆమె విమర్శించారు. ఈ చర్యలు "ఘర్షణాత్మక ఉన్మాదానికి" చిహ్నమని, దీనికి దీటుగా ప్రతిస్పందిస్తామని ఆమె స్పష్టం చేశారు.కిమ్ యో జోంగ్ ప్రకటన వెలువడిన ఆదివారం రోజునే అమెరికా విమాన వాహక నౌక బుసాన్ తీరానికి చేరుకుంది. అంతకుముందు నెలలో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని కూడా ఇదే రేవులో మోహరించింది. ఈ చర్యలను ఉత్తర కొరియా తీవ్రంగా ఖండించింది. "ఇది ఘర్షణ కోసం అమెరికా యొక్క బలమైన ఉన్మాదానికి అద్దం పడుతోందని ఉత్తర కొరియా రక్షణ శాఖ పేర్కొంది. వాషింగ్టన్ యొక్క ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాము. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయవచ్చు. కవ్వింపు చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకునే మా చట్టబద్ధమైన హక్కును మేము ఖచ్చితంగా వాడుకుంటాము" అని ఉత్తర కొరియా రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకుంటోందని కూడా ఆ ప్రకటనలో విమర్శించారు.ఉత్తర కొరియా యొక్క ఈ తీవ్ర హెచ్చరికలు కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది. ఇప్పటికే క్షిపణి పరీక్షలు , సైనిక విన్యాసాలతో అస్థిరంగా ఉన్న ఈ ప్రాంతంలో, పరస్పర బెదిరింపులు పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉంది. అమెరికా , దాని మిత్ర దేశాలు ఈ హెచ్చరికలను ఏ విధంగా పరిగణిస్తాయో, భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకుంటాయో వేచి చూడాలి.అయితే ప్రస్తుత పరిస్థితులు మాత్రం కొరియా ద్వీపకల్పంలో శాంతి , స్థిరత్వం కోసం కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే అభిప్రాయపడుతున్నారు.

# జనసేన కొత్త మూవ్..పిఠాపురం వర్మకు షాక్ ?

**పిఠాపురం:**పిఠాపురంలో ఎదురులేని నేతగా ఎస్వీఎస్ఎన్ వర్మ ఉన్నారు. ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేసినా రికార్డు మెజారిటీ సాధించాను అని అన్నది ఒకటి ఉంది. ఆయన అనుచరులలో అదే ఉంది. అయితే జనసేన గెలుపు వెనకాల తాను ఉన్నాను అంటూ ఇటీవల సోషల్ మీడియాలో వర్మ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి ఒక ట్వీట్ వచ్చి రచ్చ చేసి పారేసింది. ఆ తరువాత దానిని డిలిట్ చేశారు. వర్మకు తెలియకుండా దానిని ఆయన తరఫున నియమించిన ఏజెన్సీ వారు అలా పోస్ట్ చేశారు అని కవరింగ్ ఇచ్చారు.అయినా జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది. ఒకవైపు అలా ఉంటే అదే పిఠాపురం నుంచి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నేత పెండెం దొరబాబుని జనసేన చేర్చుకుంటోంది. ఆయన బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. పైగా ఆయనకు కూడా నియోజకవర్గంలో పట్టుంది. దాంతో పిఠాపురం వర్మ సోషల్ మీడియా పోస్టుకు జనసేన ఇచ్చిన గట్టి రిటార్ట్ ఇది అని అంటున్నారు.ఇది ఒక్కటే కాదని ఎమ్మెల్యే కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వర్మకు చాన్స్



ఎంతవరకూ ఉంటుంది అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వర్మ పవన్ కి యాంటీగా పోస్టు పెట్టారు అన్నది రాజకీయంగా కాక రేపిన నేపథ్యంలో ఇపుడు ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఏమి జరుగుతుంది అన్నది చర్చగా ఉంది.జనసేన వర్గాలు కూడా వర్మ మీద ఆగ్రహంగా ఉన్న నేపథ్యం ఉందని అంటున్నారు. మరో వైపు వర్మకు ఎమ్మెల్సీ ఇస్తే ఆయన హవా పెరుగుతుంది అన్నది ఉంది. కూటమిలో కీలక భాగస్వామిగా పవన్ మాటకు చెల్లుబ ాటు ఉంటుంది. దాంతో వర్మ కెలుక్కుని మరీ పోస్టు ద్వారా మైనస్ చేసుకున్నారా అన్న చర్చ సాగుతోంది.ఇంకో వైపు చూస్తే టీడీపీ తరఫున యువతకు ప్రాధ్యాన్యత ఇస్తారని సీనియర్లను పక్కన పెడతారు అని అంటున్నారు. ఇక సామాజికవర్గం పర ంగా కూడా క్షత్రియులకు న్యాయం చేస్తున్న టీడీపీ వర్మ విష యంలో కాస్తా పక్కన పెట్టినా వచ్చిన ఇబ్బంది లేదని ఆలోచిస్తే కనుక ఆయనకు అవకాశాలు తగ్గుతాయని అంట ున్నారు.ఇక పిఠాపురంలో జనసేన బలపడుతోంది. పవన్ తన సొంత సీటుగా ఎప్పటికి దానిని ఉంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. టీడీపీ కూడా ఈ విషయంలో పెద్దగా అనేది అభ్యం తరాలు పెట్టేది ఉండకపోవచ్చు అని అంటున్నారు. మొత్తంగా చూస్తే వర్మ మంచిగా పనిచేసే నేత కానీ ఆయన సరైన సమ యంలో వ్యూహాలు రచించలేక ఇబ్బంది పడుతున్నారా అన్నది చ ర్చగా ఉంది. సో వర్మకు ఎమ్మెల్సీ సీటు ఎంతెంత దూరం అన్న చర్చ కూడా దీనితోనే జరుగుతుందో.

# గ్రామీణ మహిళల స్ఫూర్తిదాయక ప్రస్థానం..
## ములుకనూరు మహిళా సహకార డెయిరీ!



**హన్మకొండ జిల్లా :**ఆకాశంలో సగం ,అవనిలో సగం అతివ అంటారు. అటువంటి అతివలకు ఏ రంగంలోనైనా అవకాశం ఇస్తే తమని తాము నిరూపించుకొని విజయతీరాలకు చేరతారని చెప్పేందుకు సాక్ష్యంగా నిలిచారు మల్కనూరు మహిళా సహకార డెయిరీ నిర్వహిస్తున్న గ్రామీణ మహిళలు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మహిళలు కష్టాలకే సవాల్ విసిరారు.. కరువు కాటకాలతో ముల్కనూరు ప్రాంతం విలవిలలాడుతున్న సమయంలో ధైర్యాన్ని కూడగట్టుకుని ముందుకు నడిచారు.( గామీణ మహిళలు నిర్వహిస్తున్న డెయిరీఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 68 గ్రామాలలో 8426 మంది సభ్యులు ఏడు కోట్ల రూపాయల వ్యయంతో ముల్కనూరులో ఆగస్టు 17 2022లో ముల్కనూరు మహిళా సహకార డెయిరీ ని ప్రారంభించారు. గొప్ప గొప్ప చదువులు చదివిన వారు కాకపోయినా, పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఇందులో లేకపోయినా, కృషితో నాస్తి దుర్భిక్షం అన్న నానుడికి నిదర్శనంగా మహిళలు ఈ డెయిరీలోని అన్ని విభాగాలలోని పనులను అలవోకగా చేసేస్తారు.నాణ్యతలో రాజీలేకుండా పని చేస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ముల్కనూరు పాలు పాల పదార్థాలు అంటే ఒక బ్రాండ్ అన్నట్టుగా దీనిని తీర్చిదిద్దారు. ప్రస్తుతం ముల్కనూరు సహకార డెయిరీలో 130 మంది మహిళలు పర్మినెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీరంతా పాలను సేకరించి, పాశ్చరైజ్ చేసే దగ్గర నుండి, పాల పదార్థాలను తయారు చేయడం, వాటిని ప్యాకిం గ్ చేయడం, మార్కెటింగ్ విధులలో పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా పనిచేస్తారు.డెయిరీ ఎదిగినట్టే మహిళల జీవితాలలో ఎదుగుదలముల్కనూరు మహిళా సహకార డెయిరీ ప్రగతికి దోహదం చేయడమే కాకుండా ఇక్కడ పని చేస్తున్న మహిళలు వారి జీవితాలను సైతం దిద్దుకుంటున్నారు. డెయిరీ ఎలా ఎదిగిందో తమ జీవితాలలో కూడా అలాంటి ఎదుగుదలే ఉందని వారు చెప్తున్నారు. ఈ డెయిరీ యూనియన్ సంఘ సభ్యుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇప్పటివరకు 5,000 మందికి పైగా దేశ విదేశీ ప్రముఖులు ఈ డెయిరీని సందర్శించి ఇక్కడ మహిళలు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ మహిళా డెయిరీలో ప్రతి సంవత్సరం వచ్చిన లాభాలను సంఘ సభ్యులకు బోనస్ ల రూపంలో అందిస్తారు. ప్రతి సంవత్సరం జూలై మాసంలో మహాసభ నిర్వహించి ఎక్కువ స్థాయిలో పాలను అందించిన పాల సంఘాలకు ప్రోత్సాహకాలను కూడా అందిస్తారు.203 గ్రామాలలో 25 వేల మంది మహిళల కుటుంబాలలో వెలుగుఈ డెయిరీ వలన 203 గ్రామాలలో 25 వేల మంది మహిళల కుటుంబాలు బాగుపడ్డాయి. పిల్లలను ఉన్నత చదువులు చదివించి గొప్పగా తీర్చిదిద్దడానికి వీరికి ముల్కనూరు డెయిరీ కల్పవల్లి అయింది. ఇక్కడ పని చేసే ప్రతి మహిళది ఒక్కొక్కరిది ఒక్కొక్క కథ. కష్టాలను అధిగమించి విజయతీరాలకు సాగుతున్న స్ఫూర్తిదాయకమైన కథ. మొక్కవోని ధైర్యంతో ముందుకు నడిచిన వీరంతా సాధించిన విజయం ఎంతోమంది ప్రశంసలు పొందింది.ప్రస్తుతం ముల్కనూర్ మహిళా సహకార డెయిరీకి ప్రెసిడెంట్ గా రైతు కుటుంబం నుండి, పశు పోషణ చేసిన స్థాయి నుండి ఎదిగి వచ్చిన ధన శ్రీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సహకార మహిళా డెయిరీ సంఘాన్ని ఏకతాటి మీద ముందుకు నడిపిస్తున్నారు. ములకనూరు మహిళా కో ఆపరేటివ్ డెయిరీకి జనరల్ మేనేజర్ గా భాస్కర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఎప్పటికప్పుడు వారికి కావాల్సిన సలహాలు, సూచనలు చేస్తూ డెయిరీని ముందుకు నడిపిస్తున్నారు.ఇక ఈ మహిళలు సాధించిన అవార్డుల విషయానికి వస్తే 2006లో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం హోదాలో ముల్కనూరుకు వచ్చి ఇక్కడి మహిళలకు కితాబిచ్చారు. 2012లో రాష్ట్రపతి చేతుల మీదుగా కో-ఆపరేటివ్ ఎక్సలెన్స్ అవార్డును, 2017లో ఎన్డీడీబీ డెయిరీ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. నీళ్లు లేని చోట క్షీర విప్లవాన్ని సాధించి, కవ్వమాడిన చోట కరువు ఉండదని నిరూపించి దేశానికే రోల్ మోడల్ గా మహిళా జాతికే స్ఫూర్తిగా నిలిచింది ముల్కనూరు మహిళా సహకార డెయిరీ. దేశంలోనే నంబర్ 1 మహిళా డెయిరీగా గుర్తింపు పొందింది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు న్యూడ్ వీడియో కాల్

**హైదరాబాద్, :** రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేసి న్యూడ్ కాల్స్‌తో బెదిరింపులకు దిగారు. న్యూడ్ వీడియో కాల్‌ను రికార్డు చేసి ఆయన మొబైల్‌కు పంపించడమే కాకుండా.. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు మంగళవారం రాత్రి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఆ కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి అమ్మాయి నగ్నంగా కనిపించింది. మొబైల్ స్క్రీన్‌పై ఆ సీన్ చూడగానే వేముల వీరేశం ఫోన్ కట్ చేశాడు. కానీ అదంతా స్క్రీన్ రికార్డు చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ వీడియోను ఆయనకే పంపించారు. తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ వీడియోను కుటుంబ సభ్యులు, మిత్రులకు పంపించడమే కాకుండా సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.




పోలీసులకు ఫిర్యాదుసైబర్ నేరగాళ్లు వార్నింగ్‌కు నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం స్పందించలేదు. దీంతో ఆ వీడియోను కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పంపించారు. ఆ వీడియో చూసిన పలువురు నేతలు వీరేశం దృష్టికి తీసుకువెళ్లారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సమన్వయంతో మహిళా దినోత్సవ వేడుకలు ను విజయవంతం చేద్దాం..

### ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో వేడుకల నిర్వహణ - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,మార్చి5:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. వివిధ పథకాలు, కార్యక్రమాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువచేసి, వారిని సమగ్రాభివృద్ధి దిశగా నడిపించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో వేడుకల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశర చేసేందుకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేడుకల నిర్వహణకు సూచనలు చేశారు. ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా వివిధ శాఖల సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ, మెప్మా, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం, పరిశ్రమలు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, శాఖల వారీగా కార్యాచరణను వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం మొదలు, రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి కార్యక్రమం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. వివిధ శాఖల పరిధిలో మహిళాభివృద్ధికి అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై మహిళలను జాగృతం చేసి.. వాటిని సద్వినియోగం చేసుకునేలా ముందుకు నడిపించేందుకు స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. డీఆర్‌డీఏ, మెప్మా తదితర విభాగాలు ఇందుకు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. బ్యాంకు లింకేజీ మద్దతు, ప్రకృతి సేద్యం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, మిల్లెట్స్ విలువ జోడింపు, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చేయూతనిచ్చే పథకాలు, కార్యక్రమాలు, పోషణ భద్రత, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపీ వంటి పథకాలు, లఖ్‌పతిదీదీ, డ్రోన్ దీదీ తదితరాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు .

## పోలీసుల ఔదార్యం

### ఇంటర్ విద్యార్థిని సకాలంలో పరీక్షా సెంటర్ తీసుకెళ్లిన సీఐ,ఎస్ఐ

**జనగామ,మార్చి5:** ఖాకీలంటే కాఠిన్యమే కాదు, కరుణను సైతం పంచుతారనే ఉదంతం జనగామలో చోటు చేసుకుంది. పోలీసులు సకాలంలో విద్యార్థినిని పరీక్ష కేంద్రానికి చేర్చి శభాష్ అనిపించుకున్నారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు హాజరు కావాల్సిన ఓ విద్యార్థిని జనగామ అర్బన్ పోలీసులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. సునీత అనే ఫస్టియర్ విద్యార్థిని పొరపాటున తను పరీక్ష రాయాల్సిన సెంటర్‌కు బదులు మరొక సెంటర్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ప్రెస్టన్ కాలేజీ వద్ద విద్యార్థిని సునీత కంగారు పడుతున్న తీరును గమనించిన సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు సదరు విద్యార్థినిని సకాలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ సెంటర్‌కు పోలీసు వాహనంలో చేర్చారు. పోలీసులు స్పందించిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. కాగా, ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులను కాస్త ముందుగానే సెంటర్‌లోకి అనుమతిస్తారు. విద్యార్థులు ఉదయం 8:45 గంటలలోపు సెంటర్‌లో ప్రవేశించడం ఉత్తమమని అధికారులు సూచించారు. ఆలస్యంగా వచ్చే వారిని అంటే 9:05 గంటల తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించరు. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు రెండోభాష పేపర్-1కు పరీక్ష నిర్వహిస్తారు. గురువారం సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్‌లో 4,88,448 విద్యార్థులు, సెకండియర్‌లో 5,08,523 విద్యార్థుల చొప్పున 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు.

## రెచ్చిపోతున్న సైబర్‌నేరగాళ్లు

**హైదరాబాద్,మార్చి5:** రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేసి న్యూడ్ కాల్స్‌తో బెదిరింపులకు దిగారు. న్యూడ్ వీడియో కాల్‌ను రికార్డు చేసి ఆయన మొబైల్‌కు పంపించడమే కాకుండా.. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివరాల ప్రకారం.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు నిన్న రాత్రి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఆ కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి అమ్మాయి నగ్నంగా కనిపించింది. మొబైల్ స్క్రీన్‌పై ఆ సీన్ చూడగానే వేముల వీరేశం ఫోన్ కట్ చేశాడు. కానీ అదంతా స్క్రీన్ రికార్డు చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ వీడియోను ఆయనకే పంపించారు. తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ వీడియోను కుటుంబసభ్యులు, మిత్రులకు పంపించడమే కాకుండా సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ ఆయన స్పందించకపోవడంతో ఆ వీడియోను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపించారు. ఆ వీడియో చూసిన వెంటనే సదరు నేతలు, కార్యకర్తలు వేముల వీరేశానికి ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో కంగుతిన్న ఎమ్మెల్యే.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసుల సలహాలతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను బ్లాక్ చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు.

## ఫలించిన హరీశ్‌రావు ప్రయత్నం

**సిద్దిపేట,మార్చి5:** సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. ఈ క్రమంలోనే ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు.

## తమిళనాట హిందీ పేర్లు తొలగించండి

### ఎక్స్ వేదికగా సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై,మార్చి5:** కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యా విధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని అన్ని కేంద్ర కార్యాలయాల నుంచి హిందీని తొలగించాలన్నారు. తమిళంపై ప్రేమ ఉంటే.. చేతల్లో చూపించాలన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'ప్రధాని నరేంద్ర మోదీకి తమిళం అంటే అపారమైన ప్రేమ అని భాజపా చెబుతోంది. అదే నిజమైతే.. దాన్ని ఆయన చేతల్లో ఎందుకు చూపించడం లేదు..?. పార్లమెంటులో సెంగోల్‌ను ఏర్పాటు చేయడం కంటే.. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుంది. హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా చేసి.. మరిన్ని నిధులు కేటాయించండి. కేంద్ర బ్జడెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదు. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలి. రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపండి. దానికి బదులు తమిళ పేర్లను పెట్టండి. తమిళ భాషపై ప్రేమను మాటల్లో కాకుండా.. చేతల్లో చూపించండి' అని స్టాలిన్ పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు. 1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన పక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని స్టాలిన్ అభ్యర్థించారు. ప్రస్తుత జనాభా ప్రకారం.. పార్లమెంటులో తాము 12 సీట్లు కోల్పోయి.. 10 సీట్లు మాత్రమే వస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు.

# బిజెపి పునర్విభజన రాజకీయం !

దక్షిణాదిలో బిజెపి పెద్దగా పట్టు సాధించలేకపోతోంది. తమిళనాడు, కేరళలో అడుగు పెట్టడమే కష్టంగా ఉంది. గత దశాబ్దంగా ఎంతగా ప్రయత్నించినా ఒక్కసీటు సాధించడం కష్టంగా మారుతోంది. ఈ క్రమంలోలోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరిగే బదులు తగ్గుతాయన్న ఆందోళన ఇప్పుడు దక్షిణాది నేతల్లో కలవరానికి గురి చేస్తోంది. 2011 జనాభా లెక్కలు తీసుకుంటే, అప్పటికీ ఇప్పటికీ దక్షిణాదిలో జనాభా తగ్గింది. ఈ లెక్కన సీట్లు పెరగాల్సింది పోయి తగ్గే ప్రమాదం ఉంది. ఇదే విషయమై ప్రధానంగా తమిళనాడు సిఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పిల్లలను కనాలని నవదంపతులకు పిలుపునివ్వడం కూడా జరిగింది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరిపించాలి. మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రల్లో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. అందువల్ల సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం ఎంపిల సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆయా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్వి భజన పక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీంతో ఇప్పటి వరు ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంది. ఈ సమయంలో గందరగోళం చెలరేగుతోంది. ఉన్నసీట్లు తగ్గిస్తే తమకు పార్లమెంటులో పట్టు లేకుండా పోతోందన్న ఆందోళన మొదలయ్యింది. నిజానికి ఇదో కీలకమైన అంశం. విధాన నిర్ణయం కూడా. ఇలాంటి కీలకాంశాలపై పారదర్శకంగా సమగ్రంగా చర్చ జరగాలి. దక్షిణాది నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ కేంద్రం మాత్ర స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా చూడడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఎలాగూ దక్షిణాదితో వచ్చే లాభం లేదు కనుక సీట్లు తగ్గిస్తేనే మంచిదన్న కుత్సిత ఆలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి బిజెపి యత్నిస్తోందని అనేక ఆరోపణలు సైతం ఉన్నాయి. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరగడానికి చర్యలు అవసరం. నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమైపోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ స్టాలిన్ విమర్శ చేస్తున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా కోరుతున్నారు. దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానిం చారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్న వేళ ఈ ఆందోళనపై స్పష్టత రావాల్సి ఉంది. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన్ర కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ప్రగతిని సాధించాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు. అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ పక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు.

సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్నిఎత్తులు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది. కర్ణాటక మినహా ఇతర చోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి వుంటు న్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేలా రాజకీయ ఎజెండాతో ముందుకు పోతుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.



# జనాభా పెరుగుదలతో యూపి, బీహార్‌లకు లబ్ది

**న్యూఢిల్లీ,మార్చి5:** పునర్విభజన జనాభా మేరకు జరిపితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరిగి, దక్షిణిదిలో తగ్గుతాయి. ముఖ్యంగా జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యు.పి వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు అన్నది జనాభా పెరుగుదలకు కృషి చేసినందుకు బహుమానంగా భావించాల్సి ఉంటుంది. అయితే దక్షిణాదిలో సీట్లు తగ్గవని అమిత్ షా హామీ ఇస్తున్నా..నమ్మిక కుదరడం లేదు. ఎందుకంటే బిజెపి ఏది అనుకుంటే అది చేసి తీరుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. కేరళకు 20లో ఆరు నుంచి ఎనిమిది కోల్పోవలసి రావచ్చుంటున్నారు. అదే ఉత్తరప్రదేశ్‌కు 80 నుంచి 91కి చేరతాయి. బీహార్‌కు పది పెరగ్గా ఎం.పి, రాజస్థాన్‌కు కూడా గణనీయమైన పెరుగుదల వుంటుంది. 1977లో సగటున ఒక్కో ఎం.పి 10.11 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహించేవారు. సగటు ఓటర్ల సంఖ్య నియోజకవర్గానికి ఎంత వుండాలనేదానిపై నిషేధమేమీ లేదు. ఉదాహరణకు ఇప్పుడు కూడా అదే తరహాలో 10.11 లక్షల మందికి ఒకరి చొప్పున నిర్ణయించేట్టయితే ప్రస్తుత జనాభా ప్రకారం 1400 మంది లోక్‌సభ సభ్యులవుతారు. ఆ ప్రకారం యు.పి, బీహార్‌ల సభ్యుల సంఖ్య మూడంతలు పెరుగుతుంది. తమిళనాడు, కేరళ వంటివి రెండింతలే పెరుగుతాయి. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. హిందీ రాష్ట్రాలు ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.ఎ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి.



దేశ వ్యాపితంగా చూస్తే అది అయిదో స్థానంలో వుంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11 వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా వుంది. కొత్త పార్లమెంటులో 888 మంది సభ్యులకు చోటు కల్పించారు. కనుక పాత నిష్పత్తి ఫార్ములా చెల్లుబాటు కాదు. ఇదేగాక మరో సమస్య కూడా వుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినప్పుడు వారికి రిజర్వు చేసిన మూడో వంతు స్థానాలను అదనంగా కలపాలని తీర్మానించారు. కనుక ఈ రెండు కోణాల్లోనూ సీట్ల సంఖ్య పెంచడమనేది కూడా కీలకాంశంగా వుంటుంది. దీనికి సహేతుకమైన పరిష్కారం కావాలంటే జనాభా దామాషాతో పాటు ఇతర ప్రోత్సాహక సూచికలు కూడా నిర్ణయించాలి. జనాభా ఎక్కువగా వుండటానికి చారిత్రిక కారణాలున్నాయి గనక ఆ ప్రాతిపదికన ఉత్తరాదికి తగ్గించడం సరికాదని ఆ పార్టీని బలపర్చేవారు వాదిస్తున్నారు. ఉత్తరాది నుంచి శ్రామికులు వచ్చి చౌకగా పనిచేయడం వల్లనే తమిళనాడు సంపద పెరిగిందని కూడా వారు వితండ వాదన చేస్తున్నారు. ఇప్పటికే స్వంత మెజార్టీ కోల్పోయిన బిజెపి రేపు మరింత తగ్గిపోకుండా ఉత్తరాది రాజకీయం నడుపుతున్నదా అని రాజకీయ పరిశీలకులు సందేహిస్తున్నారు. భారతదేశ సమైక్యత, సమతుల్యతను కాపాడుకోవడం రాష్ట్రాల హక్కులను సమాఖ్య రాజ్యాంగానుసారం కాపాడటం ఇందులో దాగి వున్నాయి. సీట్లు పైనే పెంచి దక్షిణాదికి గొర్రె తోకగా వుంచేట్టయితే అప్పుడు సమైక్యతా భావనకే విఘాతం కలుగుతుంది. విధాన నిర్ణయాలలోనూ సమతుల్యత దెబ్బ తింటుంది. ఇంకా మహిళల రిజర్వేషన్ కోసం సీట్ల పెంపు, లేదంటే జనాభా ప్రకారం పెంపు వంటి చర్యలు చేపడితే మరింత పకడ్బందీగా అడుగులు వేయవలసి వుంటుంది.

# స్టార్ క్రికెటర్ రిటైర్మెంట్.. టాప్-4లో ఒకరు ఔట్



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి.. ఇంగ్లండ్ క్రికెట్ మూల స్తంభం జో రూట్.. న్యూజిలాండ్ క్లాస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్.. వీరి సరసన నిలిచే ఒకే ఒక ఆటగాడు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్. ఈ నలుగురూ ప్రపంచ క్రికెట్ లో సమకాలికులు.. అంతేకాదు.. అందరూ 2008 అండర్ 19 ప్రపంచ కప్ లో తమతమ దేశాలకు ఆడారు. అంతర్జాతీయ క్రికెట్ కు వచ్చాక నలుగురూ దిగ్గజాలుగా ఎదిగారు. ఫ్యాబ్-4గా ముద్రపడ్డారు.ఇప్పుడు ఈ నలుగురిలో ఒక వికెట్ పడిపోయింది. ఆస్ట్రేలియా మేటి ఆటగాడు స్టీవ్ స్మిత్ వన్డే ఫార్మాట్ కు గుడ్ బై చెప్పాడు. చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో మంగళవారం భారత చేతిలో పరాజయం అనంతరం స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్టులు, టి20ల్లో కొనసాగుతానని మాత్రం తెలిపాడు.సరిగ్గా 15 ఏళ్ల కిందట 2010 ఫిబ్రవరిలో వన్డే అరంగేట్రం చేసిన స్మిత్.. 170 వన్డేలు ఆడాడు. 5,800 పరుగులు చేశాడు.35 ఏళ్ల స్మిత్ మరికొన్నేళ్లు వన్డేలు ఆడే చాన్సున్నా రిటైర్మెంట్ ప్రకటించేశాడు.

116 టెస్టుల్లో 10,271 పరుగులు చేసిన స్మిత్.. 67 టి20ల్లో 1094 పరుగులు చేశాడు. కొన్నాళ్లుగా స్మిత్ ను టి20లకు పెద్దగా పరిగణించడం లేదు. అంటే అతడు టెస్టుల్లో మాత్రమే కనిపించే చాన్సుంది.స్పిన్నర్ గా వచ్చి..

షేన్ వార్న్ రిటైర్మెంట్ అనంతరం.. పాంటింగ్, వాట్సన్, క్లార్క్ వంటి మేటి ఆటగాళ్ల కాలంలో వన్డేల్లోకి వచ్చిన స్మిత్.. మొదట్లో ఫ్రంట్ లైన్ బ్యాటర్ కాదు. తొలి వన్డేలో అతడిని 8వ స్థానంలో చూసారు. ఈ మ్యాచ్ లో స్మిత్ కు అసలు బ్యాటింగ్ అవకాశమే రాలేదు. దిగ్గజ స్పిన్నర్ వార్న్ కు ప్రత్యామ్నాయంగానే స్మిత్ ను చూశారు. కానీ, కాలక్రమంలో అతడు దిగ్గజ బ్యాటర్ గా ఎదిగాడు.ఆస్ట్రేలియాకు అన్ని ఫార్మాట్లలో కెప్టెన్ గానూ ఎదిగాడు. అయితే, 2018నాటి దక్షిణాఫ్రికా టూర్ లో శాండ్ పేపర్ కుంభకోణంతో ఏడాది పాటు నిషేధానికి గురయ్యాడు. తిరిగొచ్చాక కాస్త నిలకడ తగ్గినా.. మళ్లీ పుంజుకొన్నాడు.స్మిత్ కాక ఫ్యాబ్ 4లో మిగతా ముగ్గురు కోహ్లి, విలియమ్సన్, రూట్. ఈ ముగ్గురూ 35 ఏళ్లు దాటినవారే. వీరు త్వరలో వన్డేలకు గుడ్ బై చెప్పే చాన్సుంది. కోహ్లి గత ఏడాదే టి20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. రూట్ ను పొట్టి ఫార్మాట్ కు పరిగణించడం లేదు. వన్డేలకూ ఎంపిక చేస్తారని భావించలేం. ఇక విలియమ్సన్ గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. టి20లకు వీడ్కోలు చెప్పకున్నా ఎంపిక చేయడం కష్టమే.

# స్మిత్‌పై గంభీర్ బూతుల దండకం.. నిన్నటి మ్యాచ్‌లో ఎవరూ గమనించని సీన్

టీమిండియాను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడు హెడ్ కోచ్ గౌతం గంభీర్. కోచ్‌గా ఎప్పటికప్పుడు పదునైన వ్యూహాలు పన్నుతున్నాడు. సీనియర్లు-జూనియర్ల మధ్య సమన్వయం ఉండేలా చూసుకుంటున్నాడు. యంగ్‌స్టర్స్‌కు వరుస అవకాశాలు కల్పిస్తూ వారి సక్సెస్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. సారథి రోహిత్ శర్మకు విలువైన సూచనలు అందిస్తూ జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషిస్తున్నాడు. కోచ్‌గా టెస్ట్ ఫార్మాట్‌లో ఇబ్బందిపడినా.. వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం గౌతీకి ఎదురుండటం లేదు. అందుకు తాజా చాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ ఆటతీరే కారణమని చెప్పాలి. మెగా టోర్నీలో ఏకంగా ఫైనల్స్‌కు దూసుకెళ్లింది భారత్. నిన్న ఆస్ట్రేలియాను సెమీస్‌లో కంగుతినిపించింది. అయితే గెలుపు, ఆటగాళ్ల ప్రదర్శన అటుంచితే.. కోచ్ గంభీర్ వ్యవహార శైలి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



ఔట్ అవగానే..నాకౌట్ మ్యాచ్‌లో గంభీర్ చాలా మటుకు ఒకే చోట కూర్చొని కూల్‌గా కనిపించాడు. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రం అతడు ఫుల్ సీరియస్‌గా దర్శనమిచ్చాడు. ముఖ్యంగా భారత బౌలింగ్ సమయంలో వికెట్లు పడినప్పుడు, రన్స్ లీకైన టైమ్‌లో గౌతీ సీరియస్‌గా రియాక్ట్ అయ్యాడు. క్రీజులో పాతుకుపోయిన కంగారూ సారథి స్టీవ్ స్మిత్ (73) ఔటై వెళ్లిపోతున్నప్పుడు గంభీర్ గట్టి గట్టిగా అరిచాడు. కొన్ని బూతులు తిడుతూ అగ్రెసివ్‌గా కనిపించాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.అస్సలు పట్టించుకోంగంభీర్ తిట్ల దండకానికి సంబంధించిన వీడియోలు చూసిన నెటిజన్స్.. అతడిలో ఆ ఫైర్ ఇంకా అలాగే ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ప్లేయర్‌గా ఉన్నప్పుడు ఎంత అగ్రెసివ్‌గా ఉండేవాడో అదే తరహా యాటిట్యూడ్ ఇప్పుడు కూడా ఉందని అంటున్నారు. అయితే కోచింగ్ రెస్పాన్సిబిలిటీ ఉండటంతో కొంత కూల్‌గా ఉంటున్నాడని చెబుతున్నారు. గౌతీనా మజాకా.. అగ్రెషన్‌లో తగ్గేదేలే అని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, సెమీస్ మ్యాచ్ ముగిసిన తర్వాత నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లోనూ భారత హెడ్ కోచ్ కాస్త సీరియస్‌గా రియాక్ట్ అయ్యాడు. టీమిండియా పెర్ఫార్మెన్స్, దుబాయ్ పిచ్ మనకు అనుకూలం, రోహిత్ రిటైర్మెంట్.. ఇలా అంశాలపై స్పందిస్తూ చెప్పే వాళ్లు ఏదో ఒకటి చెబుతుంటారంటూ ఫైర్ అయ్యాడు. తాము ఎవరి మాటలు పట్టించుకోమని.. తమ పని తాము చేసుకుపోతామన్నాడు గంభీర్.

# టీమిండియా కొంపముంచిన జడేజా.. మజాక్ మజాక్‌ల రజాక్ అంటే ఇదే

ఒక్కోసారి సరదా సరదాగా చేసే పనుల వల్ల లేనిపోని చిక్కుల్లో పడతాం. ఫన్నీ ఇన్సిండెంట్స్ వల్ల అనవసర సమస్యలు కొనితెచ్చుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. కావాలని చేయకపోయినా చిక్కుల్లో పడి ఇబ్బందులు పడటం కామనే. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా విషయంలో అదే జరిగింది. అతడు సరదాగా చేసిన ఒక తుంటరి పనితో లేనిపోని సమస్యలను పీకల మీదకు తెచ్చుకున్నాడు. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాను చిత్తు చేసి ఊపు మీదున్న టీమిండియాకు జడ్డూ ఇష్యూ ఇప్పుడు ఇబ్బందికరంగా మారింది. ఇది కాస్త అటూ ఇటైనా ఫైనల్‌కు ముందు రోహిత్ సేనకు గట్టి షాక్ తగలడం ఖాయంగా కనిపిస్తోంది. అసలు జడేజా కాంట్రవర్సీ ఏంటి? అందులో అతడి తప్పేంటి? అనేది ఇప్పుడు చూద్దాం..గట్టిగా పట్టుకొని..నాకౌట్ మ్యాచ్‌లో ఓ ఫన్నీ ఇన్సిడెంట్‌తో వార్తల్లోకి ఎక్కాడు జడేజా. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సమయంలో 21వ ఓవర్ వేసేందుకు వచ్చాడీ స్టార్ స్పిన్నర్. అప్పుడు ఆసీస్ సారథి స్టీవ్ స్మిత్‌తో పాటు సీనియర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ క్రీజులో ఉన్నాడు. జడ్డూ వేసిన బంతిని స్టీవ్ స్మిత్ ఎదురుగా కొట్టాడు. అది కాస్త ఉంటే నాన్ స్ట్రయికర్ లబుషేన్ బ్యాట్‌కు తగిలేది. ఇది



గమనించిన జడేజా లబుషేన్‌ను గట్టిగా పట్టుకున్నాడు. అతడ్ని రన్ తీయకుండా నిరోధించాడు. ఇదే ఇప్పుడు అతడికి ఇబ్బందికరంగా మారింది.రూల్స్ ఏం చెబుతున్నాయి..సింగిల్ తీయొద్దనే ఉద్దేశంతో లబుషేన్‌ను జడేజా అడ్డుకోలేదు. సరదాగా అతడ్ని ఆపాడు. గట్టిగా పట్టుకొని నవ్వుతూ కనిపించాడు. లబుషేన్ కూడా దీన్ని ఫన్నీగానే తీసుకున్నాడు. కానీ స్ట్రయికర్ స్మిత్ మాత్రం సీరియస్ అయ్యాడు. రన్ తీయకుండా అడ్డుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో జడ్డూపై ఫిర్యాదు చేస్తూ మ్యాచ్ రిఫరీకి ఆసీస్ కంప్లయింట్ చేసే చాన్స్ ఉందని వినిపిస్తోంది. ఐసీసీ రూల్స్ ప్రకారం.. బ్యాటర్‌ను బౌలర్ ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటే నేరంగా పరిగణిస్తారు. తప్పు చేశాడని రుజువైతే జరిమానా విధించడం లేదా మ్యాచ్ ఆడకుండా నిషేధం విధించడం లాంటివి చేస్తారు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఇంకా ఫైనల్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ తరుణంలో ఒకవేళ కంగారూలు నిజంగా కంప్లయింట్ చేస్తే పరిస్థితి ఏంటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది తెలిసిన నెటిజన్స్.. జడ్డూ మజాక్ మజాక్‌ల రజాక్ అయిపోయాడని కామెంట్స్ చేస్తున్నారు.

# టీమిండియా చేతిలో ఓటమి.. ఆసీస్ కెప్టెన్ సంచలన నిర్ణయం




క్రికెట్‌లో ఒక శకం ముగిసింది. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడీ మోడర్న్ మాస్టర్. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా మంగళవారం భారత్‌తో జరిగిన సెమీఫైనల్‌లో ఆసీస్ ఓటమిపాలైంది. మంచి అంచనాలతో బరిలోకి దిగిన కంగారూలు.. 4 వికెట్ల తేడాతో మట్టికరిచారు. ఈ ఓటమి నేపథ్యంలో వన్డేల నుంచి సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించాడు స్మిత్. ఆల్రెడీ టీమ్ ఫైనల్స్‌కు వెళ్లకపోవడంతో బాధలో ఉన్న ఫ్యాన్స్‌కు స్మిత్ రిటైర్మెంట్ వార్త మరింత నిరాశకు గురిచేస్తుందని చెప్పొచ్చు.సుదీర్ఘ కెరీర్‌వన్డే క్రికెట్‌లోకి స్మిత్ ఎంట్రీ ఇచ్చి దాదాపు దశాబ్దంన్నర కావొస్తోంది. 2010, ఫిబ్రవరి 19వ తేదీన మెల్‌బోర్న్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు స్మిత్. మొదట్లో లెగ్ స్పి న్నర్‌గా ఆడుతూ వచ్చిన ఈ దిగ్గజం.. ఆ తర్వాత బ్యాటింగ్ స్కిల్స్ మెరుగుపర్చుకొని క్రమంగా బ్యాటర్‌గా ఫిక్స్ అయిపోయాడు.


# కుల్దీప్‌పై రోహిత్-కోహ్లి బూతుల వర్షం.. అసలు తప్పు ఎవరిది



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు బాగా గురి, నమ్మకం ఉన్న కొందరు ఆటగాళ్ల మీద భరోసా ఉంచి వాళ్లు ఫెయిలైనా కంటిన్యూ చేస్తుంటాడు. అలా అతడి ప్రోత్సాహంతో ఎదిగిన ఆటగాళ్లలో చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ ఒకడు. కుల్దీప్‌ను సపోర్ట్ చేస్తూ అతడు స్టార్‌గా మారడంలో హిట్‌మ్యాన్ కీలక పాత్ర పోషించాడు. వాళ్లిద్దరూ మంచి స్నేహితులు కూడా. అలాంటిది చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా నిన్న ఆస్ట్రేలియాతో జరిగిన నాకౌట్ మ్యాచ్‌లో కుల్దీప్‌పై రోహిత్ బూతుల దండకం అందుకున్నాడు. అతడితో పాటు టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా స్పిన్నర్‌ను తిట్టాడు. అసలు కుల్దీప్‌ను ఇద్దరూ తిట్టాల్సిన అవసరం ఏం వచ్చింది? ఈ కాంట్రవర్సీలో ఎవరిది తప్పు? అనేది ఇప్పుడు చూద్దాం..తప్పు మీద తప్పుసెమీస్ మ్యాచ్‌లో భారత బౌలర్లు అందరూ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు.

వికెట్ల మీద వికెట్లు తీస్తూ ఆసీస్‌ను కంగారు పెట్టారు. అయితే ఒక్క కుల్దీప్ మాత్రం అటు వికెట్లు తీయకపోగా.. పరు గులను కూడా నియంత్రించలేకపోయాడు. చెత్త బంతులు వేస్తూ రన్స్ ఈజీగా లీక్ చేశాడు. ప్ర త్యర్థి బ్యాటర్లు సెటిల్ అయ్యేలా చేశాడు. దీంతో రోహిత్ అతడి మీద కోపంగా ఉన్న తరుణం లోనే 32వ ఓవర్‌లో కుల్దీప్ మరో తప్పు చేశాడు. అతడి బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్ కొట్టిన బంతిని కోహ్లి అందుకున్నాడు. రనౌట్ కోసం నాన్ స్ట్రయికింగ్ ఎండ్ వైపు బంతి విసిరాడు. కానీ అక్కడే ఉన్న కుల్దీప్ దాన్ని అందుకోలేదు. వెనకే ఉన్న రోహిత్ బాల్‌ను ఆపాడు. దీంతో బాల్ పట్టకుండా ఏం చేస్తున్నావంటూ.. ఒకవైపు నుంచి కోహ్లి, మరోవైపు నుంచి రోహిత్ బూతుల దండకం అం దుకున్నారు. దీంతో కుల్దీప్‌కు ఏం చేయాలో పాలుపోలేదు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# సెంచరీ కంటే అదే ముఖ్యం.. అందుకే కోహ్లి గ్రేట్ అనేది



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తనలో పస ఇంకా అలాగే ఉందని నిరూపించాడు. చాంపియన్స్ ట్రోఫీ-2025లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతూ భారత విజయాల్లో అతడు కీలక పాత్ర పోషిస్తున్నాడు. పాకిస్థాన్‌పై సెంచరీ బాదిన కింగ్.. నిన్నటి నాకౌట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మీద 98 బంతుల్లో 84 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో మెరిశాడు. భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లడంలో అతడిదే ముఖ్యపాత్ర. తన పనైపోయింది.. ఇక రిటైర్మెంట్ తీసుకోవాల్సిందే అనే విమర్శలకు బ్యాట్‌తోనే గట్టిగా సమాధానం ఇచ్చాడు. అయితే అంతా బాగానే ఉన్నా నాకౌట్ మ్యాచ్‌లో అతడు 16 పరుగుల తేడాతో సెంచరీ మిస్ అవడం ఫ్యాన్స్‌కు బాధ కలిగించింది. దీనిపై మ్యాచ్ తర్వాత రియాక్ట్ అయ్యాడు కింగ్. అతడు ఏమన్నాడంటే..దాన్ని మించినది లేదుసెంచరీలు, మైల్‌స్టోన్స్ కంటే టీమ్ గెలుపే తనకు ముఖ్యమని అన్నాడు విరాట్. రికార్డుల గురించి ఆలోచించే మైండ్‌సెట్ లేదని.. జట్టు విజయం తప్ప ఇంకేదీ తనకు ఇంపార్టెంట్ కాదన్నాడు కోహ్లి. 'నేను క్రీజులో ఉండటం చాలా కీలకం. జట్టు గెలుపుకే నా తొలి ప్రాధాన్యత. మైల్‌స్టోన్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఆడుతూ పోతుంటే రికార్డులు అవే క్రియేట్ అవుతాయి. ముందు విజయం గురించి ఆలోచించాలి. టీమ్ గెలుపు కోసం నేనేం చేస్తున్నాను.. జట్టును విజయతీరాలకు చేరుస్తున్నానా లేదా అనేది నా మైండ్‌లో నడుస్తూ ఉంటుంది. భారత్ గెలిస్తే అదే నాకు గర్వకారణం. నేను సెంచరీ కొడతే గొప్పే. కానీ అంతకంటే డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటం ముఖ్యం. నా డ్యూటీ నేను చేయాలి. అదే కీలకం' అని కోహ్లి చెప్పుకొచ్చాడు. ఇది చూసిన నెటిజన్స్.. సెంచరీ కంటే టీమ్ గెలుపు కోసం ఇంతలా తపనపడటం మామూలు విషయం కాదని.. అందుకే విరాట్ గ్రేట్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# ఎంత నచ్చజెప్పినా కోహ్లి వినలేదు.. రాహుల్ సంచలన వ్యాఖ్యలు



భారత జట్టు పగ తీర్చుకుంది. వన్డే వరల్డ్ కప్-2023 ఫైనల్‌లో తమను ఓడించిన ఆస్ట్రేలియా మీద రివేంజ్ తీర్చుకుంది రోహిత్ సేన. చాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా కంగారూలతో జరిగిన సెమీఫైనల్‌లో మెన్ ఇన్ బ్లూ 4 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. మరో 11 బంతులు ఉండగానే మ్యాచ్‌ను ముగించి అభిమానులను సంబురాల్లో ముంచెత్తింది. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లి (84), శ్రేయస్ అయ్యర్ (45), కేఎల్ రాహుల్ (42 నాటౌట్).. బౌలింగ్‌లో మహ్మద్ షమి (3/48), రవీంద్ర జడేజా (2/40), వరుణ్ చక్రవర్తి (2/49) అదరగొట్టారు. అయితే అంతా బాగానే ఉన్నా కోహ్లి సెంచరీ చేయలేకపోయాడనే బాధ ఫ్యాన్స్‌ను కొంత బాధిస్తోంది. దీనిపై రాహుల్ రియాక్ట్ అయ్యాడు. తాను ఎంత నచ్చజెప్పినా విరాట్ మాట వినలేదన్నాడు. కేఎల్ ఇంకా ఏమన్నాడంటే..కొట్టేస్తాననే ధీమాతో..'నేను క్రీజులో రాగానే కోహ్లితో కాసేపు మాట్లాడా. నువ్వు ఆఖరి వరకు క్రీజులోనే ఉండాలని అతడి చెప్పా. నువ్వు ఒక ఎండ్‌లో నిలబడితే.. నేను మరో ఎండ్‌లో రిస్క్ తీసుకొని షాట్లు కొడతానన్నా. సెట్ బ్యాటర్ కాబట్టి విరాట్ క్రీజులో ఉండటం టీమ్‌కు ముఖ్యం. దీంతో ఇదే విషయం అతడికి చెప్పా. నేను ప్రతి ఓవర్‌లో రిస్క్ తీసు కొని ఆడతానని వివరించా. కానీ అతడు హిట్టింగ్‌కు వెళ్లాడు. జంపా వేసిన బాల్ తన ఆర్క్‌లో ఉంది కొట్టేస్తానని అనుకున్నాడు. షాట్ కనెక్ట్ అవుతుందనే నమ్మకంతోనే అతడు బాదాడు' అని రాహుల్ చెప్పుకొచ్చాడు. కాగా, విరాట్ ఔట్ అవగానే 'నేను కొడుతున్నా కదా..' అంటూ నిరాశకు లోనయ్యాడు రాహుల్. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## షాకింగ్.. ఆల్ టైం గరిష్టానికి బంగారం ధరలు..




పసిడి ప్రియులకు బంగారం ధరలు మరోసారి షాకిచ్చాయి. ఇవాళ (05-03-2025) పసిడి ధర మళ్లీ పెరిగింది. ఇప్పటికే కొండెక్కిన ధరలు కొనుగోలుదారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కాగా, ప్రకారం.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80,100కు పెరిగింది. 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.87,380 ధర పలికింది. మరికొన్ని రోజుల్లో ధర రూ.90 వేలకు చేరే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వెండి ధర ఎంత పెరిగిందంటే ..హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారంతో పాటుగా వెండి ధర కూడా భారీగా పెరిగింది. మార్చి 3 వరకు వరుసగా తగ్గడం లేదా స్థిరంగా కొనసాగుతూ వచ్చిన వెండి రేటు నేడు కిలోపై ఒక్కసారిగా రూ.2000 పెరిగింది. దీంతో కిలో వెండి ధర రూ. 1,07,000కు చేరుకుంది.బంగారం ధర పెరగడానికి కారణమిదే..అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న పలు నిర్ణయాలతో బంగారం ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అమెరికాతో సహా ఇతర దేశాలపై ట్రంపు భారీగా ఆంక్షలు విధిస్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా స్టాక్ అంటున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మైత్రీ మూవీ మేకర్స్ ద్వారా వస్తున్న ఆర్టిస్ట్



సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా 'ఆర్టిస్ట్'రతన్ రిషి దర్శకత్వంలో జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్న ఈ సినిమా ఇదే నెల 21న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా మూవీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా గీత రచయిత రాంబాబు గోసాల మాట్లాడుతూ, ఈ సినిమా కోసం సురేశ్ బొబ్బిలి స్వరపర్చిన అన్ని పాటలకూ తానే సాహిత్యం అందించానని తెలిపారు. ఇప్పటికే ఇందులో రెండు పాటలు విడుదలయ్యాయని వాటిని రతన్ రిషి చక్కగా తెరకెక్కించారని హర్షం వ్యక్తం చేశారు.
ట్రైలర్ లాంచ్ అనంతరం హీరో సంతోష్ కల్వచెర్ల మాట్లాడుతూ, 'సొసైటీలోని ఓ సమస్యను ప్రధానంగా తీసుకుని ఈ చిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించారని, సమస్య పాతదే అయినా... కథనం ఆకట్టుకునేలా ఉంటుంద'ని అన్నారు. సీనియర్ నటులు తనికెళ్ళ భరణి, వినయ్ వర్మ లాంటి వారితో నటించడం ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించే అవకాశం రావడం పట్ల క్రిషేక పటేల్ హర్షం వ్యక్తం చేసింది. కొత్తవాళ్ళను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తాను సినిమాలు నిర్మిస్తున్నానని ఎన్.ఆర్.ఐ. జేమ్స్ వాట్ కొమ్ము తెలిపారు. తన బ్యానర్ నుండి వస్తున్న రెండో సినిమా ఇదని, మూవీ నచ్చి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ పంపిణీకి చేయడానికి ముందుకొచ్చిందని అన్నారు.'ఆర్టిస్ట్' మూవీ కథ గురించి దర్శకుడు రతన్ రిషి చెబుతూ, 'ఇదో సైకో థ్రిల్లర్ మూవీ. సస్పెన్స్, టెర్రర్, కామెడీ, రొమాన్స్... ఇలా అనేక అంశాలు ఇందులో ఉంటాయి. కథ ఓ ఎమోషన్ తో సాగుతుంది. చివరి 20 నిమిషాలు హై ఉంటుంది. చివరకు ఓ గుడ్ ఫీల్ తో ఆడియెన్స్ థియేటర్ నుండి బయటకు వస్తారు. ఈ కథకు తగ్గట్టుగా సురేశ్ బొబ్బిలి చక్కని బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందించారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నటి స్నేహ మాధురిశర్మ, నటుడు వెంకీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బసంత్, మ్యూజిక్ డైరెక్టర్ సురేశ్ బొబ్బిలి, తాగుబోతు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్సీవ్ సమస్యతో సంతాన ప్రాప్తిరస్తు



అల్లు శిరీష్ తో 'ఏబీసీడీ' చిత్రాన్ని, రాజ్ తరుణ్ తో 'అహ నా పెళ్ళంట' వెబ్ సీరిస్ ను రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి. అలానే 'వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ' చిత్రాలు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి. వీరిద్దరి కాంబోలో రూపుదిద్దుకుంటోంది 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీ. ఈ మూవీ టీజర్ ను తాజాగా సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఇందులో అన్ని సీన్స్ తెగ నవ్వించాయని, మూవీ మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీని మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు.టీజర్ విషయానికి వస్తే, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేసే హీరో విక్రాంత్ మీద వర్క్ ప్రెజర్ ఎక్కువే ఉంటుంది. సాఫ్ట్ వేర్ ఫీల్డ్ లో యూత్ లైఫ్ కు విక్రాంత్ ఒక ఎగ్జాంపుల్ గా కనిపిస్తాడు. అందమైన అమ్మాయి చాందినీ చౌదరి ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. ఆమె తండ్రికి ఈ పెళ్లి ఏమాత్రం ఇష్టం ఉండదు. విక్రాంత్ స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటం ఈ కొత్త జంట పేరెంట్స్ కాలేకపోతారు. స్పెర్మ్ కౌంట్ పెంచుకునేందుకు వైద్యుల సలహాలు, డైట్ ఫాలో అవుతూ వంద రోజుల్లో తన భార్యను ప్రెగ్నెంట్ చేయాలని ప్రయత్నాలు మొదలుపెడతాడు హీరో. ఈ ప్రయత్నంలో తను సక్సెస్ అయ్యాడా లేదా అనేది సినిమా కథని టీజర్ బట్టి అర్థమౌతుంది. విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలో వెన్నెల కిషోర్ తరుణ్ భాస్కర్ అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, శ్రీ లక్ష్మి, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు కీలక పాత్రలు పోషించారు. సునీల్ కశ్యప్ ఈ చిత్రానికి సంగీతం అందించాడు.
నిజానికి ఇలాంటి సమస్య నేపథ్యంలో గతంలో తెలుగులో కొన్ని సినిమాలు వచ్చాయి. వాటికి పెద్దంత ఆదరణ ప్రేక్షకుల నుండి లభించలేదు. మరి మరోసారి 'కన్సీవ్' సమస్యల నేపథ్యంలో వస్తున్న 'సంతాన చేసుకుంటారో చూడాలి.

# కమల్, అజిత్ ను ఫాలో అవుతున్న నయన్!



ఒకప్పుడు నటీనటులకు తమకు పెద్దవారు ఇచ్చే బిరుదులను ఆదరంగా స్వీకరించి, గొప్పగా చెప్పుకునే వారు. ఆ తర్వాత అభిమానులు ప్రేమతో ఇచ్చే బిరుదులనూ స్వీకరించడం మొదలు పెట్టారు. కొందరైతే దర్శక నిర్మాతలకు సూచన చేసి మరీ బిరుదులను పొందిన వారూ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా రంగంలో సేవ చేసిన వారికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలను ప్రకటిస్తూ ఉంటుంది. అయితే అది బిరుదు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. సినిమా టైటిల్స్ కార్డుల్లో పేరు ముందు పద్మశ్రీ అనే పదాన్ని బిరుదులా ఉపయోగించడం నిషిద్ధం. కావాలనుకుంటే సదరు వ్యక్తి 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' అని పేరు ముందు వేసుకోవచ్చు. అయితే... ప్రభుత్వం ఇచ్చే పద్మ పురస్కారాల కంటే... స్టార్ హీరోలకు, హీరోయిన్లకు, దర్శకులకు అభిమానులు, సినిమా ఇండస్ట్రీ వాళ్ళు ఇచ్చే బిరుదులంటే భలే ఇష్టం. ఎలాంటి సంకోచం లేకుండా ఆ బిరుదులను సినిమా టైటిల్స్ కార్డుల్లోనూ, మీడియాకు ఇచ్చే ప్రెస్ నోట్స్ లోనూ వాడేసుకుంటారు.
ఇటీవల ఇలాంటి బిరుదల పట్ల, అభిమానులు తమ పేర్ల ముందు చేర్చుతున్న విశేషణాల పట్ల కొందరు నటీనటులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తమను పేరుతో సంభోదిస్తే చాలని, ప్రత్యేకమైన బిరుదలను పెట్టవద్దని బహిరంగంగా అభిమానులను వేడుకుంటున్నారు. ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత కమల్ హాసన్ కొంతకాలంగా ఉళగనాయకన్ అనే పేరుతో సంభోదిస్తుృరు. అయితే... తనకు అలాంటి బిరుదులు తగిలించుకోవడం ఇష్టం లేదని కమల్ హాసన్ ఇటీవల స్పష్టం చేశారు. అలానే తమిళ స్టార్ హీరో అజిత ఫ్యాన్స్ ప్రేమతో 'తల' అని పిలుస్తుంటారు. అజిత్ కూడా ఇటీవల అభిమానులకు ఓ ఓపెన్ లెటర్ రాసి... అతను అజిత్ అని పిలిస్తే చాలని అన్నారు.
ఇప్పుడు అదే బాటలో లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా నడుస్తోంది. గత కొంతకాలంగా సౌతిండియన్ సూపర్ స్టార్ అనే పేరును నయన్ కు విశేషణంగా తగిలించారు. ఆమె ఇటీవల ఉత్తరాదిలోకీ అడుగుపెట్టి, అక్కడా 'జవాన్' సినిమాతో తన సత్తాను చాటింది. దాంతో ఉత్తరాది వారు సైతం నయన్ ను 'లేడీ సూపర్ స్టార్' అనడం మొదలైంది. అయితే... తన పేరు ముందు ఇలాంటివేవీ ఇక మీద పెట్టవద్దని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. నయన్ అనే పేరే తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని, అందువల్ల అదే పేరుతో తనను సంభోదించమని ఆమె కోరింది. 'రేపు ఎలా ఉంటుందో మనకు తెలియదు. కానీ అభిమానుల ప్రేమ నాకు ఎప్పుడూ ఉంటుందని భావిస్తున్నాను. వారికి వినోదం పంచడానికి నేను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటాను. సినిమా అనేది మనందరినీ కలిపింది. దానిని అందరం కలిసి ఆస్వాదిద్దాం' అని నయన్ ఆ లేఖలో పేర్కొంది. ఇక సినిమాల విషయానికి వస్తే నయనతార 'ముక్కుత్తి అమ్మన్ -2 బిజీగా ఉంది.

# హీరోయిన్‌గా డిజాస్టర్.. కట్ చేస్తే గూగుల్ కంపెనీ ఇండస్ట్రీ హెడ్





సినీ పరిశ్రమలోకి హీరోయిన్లుగా ప్రవేశించిన తర్వాత కొంతమంది విజయాలు సాధిస్తారు. కొంతకాలం పరిశ్రమలో నిలదొక్కుకొని జీవితంలో స్థిరపడతారు. మరికొందరు చెప్పుకోదగిన సంఖ్యలోనే సినిమాలు చేసి పరిశ్రమ నుంచి వెళ్లిపోతారు. ఇది సహజంగా జరుగుతుంటుంది. అలాగే ఓ హీరోయిన్ సినిమాల్లోకి అడుగుపెట్టిందికానీ నిలదొక్కుకోలేకపోయింది. ఆ తర్వాత ఆమె తీసుకున్న నిర్ణయం జీవితాన్నే మార్చేసింది. గూగుల్ కంపెనీ ఇండియా హెడ్ ఆఫ్ ఇండస్ట్రీ పాత్ర పోషిస్తోంది.వంశీ సినిమాలో కూడా నటించిందిఆమె ఎవరో కాదు.. మయూరి కాంగో. మహేష్ బాబు వంశీ సినిమాలో కూడా నటించింది. 1995లో నసీమ్ అనే హిందీ సినిమాద్వారా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. పాపా కెహతేహై సినిమా చాలా పేరు తెచ్చిపెట్టింది. తర్వాత ఫ్లాప్స్ వచ్చాయి. తెలుగులో వంశీ చేసింది.

## 100 కోట్లు కలెక్ట్ చేసిన అర్జున్ సినిమా, నెట్‌ఫ్లిక్స్‌లో నంబర్ 1 స్థానంలో ఉన్న మూవీ ఏదో తెలుసా?

ఓటీటీలో ప్రతి వారం కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు వస్తూనే ఉంటాయి. ఇంట్లో కూర్చొని కొత్త సినిమాలు చూసేయొచ్చు. ఈ వారం నెట్‌ఫ్లిక్స్‌లో అర్జున్ సర్జా సినిమా నంబర్ 1 ప్లేస్‌లో ఉంది. 2025లో వచ్చిన ఈ సినిమా మార్చి 3న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అయింది. ఒక్క రోజులోనే నంబర్ 1 ట్రెండింగ్ పొజిషన్ కొట్టేసింది. ఈ సినిమా కథ చాలా మందికి నచ్చింది. బాక్సాఫీస్‌లో 103 కోట్లు కలెక్ట్ చేసింది. అందుకే ఓటీటీలో రాగానే జనాలు ఎగబడి చూస్తున్నారు. ఇంతకీ అర్జున్ నటించిన ఆ సినిమా ఏంటి ?నెట్‌ఫ్లిక్స్‌లో నంబర్ వన్ ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 185 కోట్లతో తీశారు. కానీ 103.48 కోట్లు మాత్రమే కలెక్ట్ చేసింది. సినిమాకు మిక్స్‌డ్ రివ్యూస్ రావడంతో థియేటర్లకు ఎవరూ రాలేదు. కానీ ఓటీటీలో మాత్రం మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇంతకీ ఆ సినిమా ఏదో కాదు పట్టుదల (విడముయార్చి) అజిత్



పట్టుదల సినిమా కథకు మంచి రెస్పాన్స్ వస్తోంది.ఇది తమిళ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ. చాలా ఏళ్ల తర్వాత ఇద్దరు సౌత్ స్టార్స్ కలిసి నటించారు. పట్టుదల సినిమాలో అజిత్ కుమార్, అర్జున్ సర్జా యాక్ట్ చేశారు. అజిత్‌తో పాటు త్రిష కృష్ణన్ కూడా ఉంది. కానీ సినిమా మాత్రం థియేటర్లలో ఆడలేదు.పట్టుదల సినిమా కథ ఏంటి?1997లో వచ్చిన అమెరికన్ సినిమా బ్రేక్‌డౌన్ నుంచి తీసుకున్న యాక్షన్ థ్రిల్లర్ కథ ఇది. భార్యను కాపాడుకోవడానికి హీరో పోరాడుతుంటాడు. ఈ క్రమంలో హీరోకు ఎదురయ్యే పరిస్థితులు, వాటిని ఎలా ఎదుర్కొంటాడనేదే సినిమా కథ. మార్చి 3న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ చేశారు. సినిమా స్ట్రీమ్ అవ్వగానే చూసేవాళ్ల సంఖ్య పెరిగిపోయింది.పట్టుదల సినిమాకు నీరవ్ షా, ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ చేశారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. ఇది హాలీవుడ్ బ్రేక్‌డౌన్ సినిమాకు రీమేక్. తమిళనాడులో రెడ్ జైంట్ మూవీస్ దీన్ని రిలీజ్ చేసింది.

## డ్రాగన్ డైరెక్టర్ అశ్వత్ కు రజినీకాంత్ సర్ ప్రైజ్, సూపర్ స్టార్ ఏం చేశారంటే?



ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్రాగన్ సినిమా చూసి డైరెక్టర్ అశ్వత్ మారిముత్తును ఇంటికి పిలిచి అభినందించారు రజినీకాంత్. తమిళ చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్‌గా వెలుగొందుతున్నాడు రజినీకాంత్. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సిని మాలో నటిస్తున్నాడు. షూటింగ్‌లో బిజీగా ఉన్నప్పటికీ, తనకు విశ్రాంతి దొరికినప్పుడల్లా కొత్త సినిమాలు చూడటం రజినీకాంత్‌కు అలవాటు. అలా చూసిన సినిమా తనకు బాగా నచ్చితే, ఆ చిత్ర బృందాన్ని నేరుగా పిలిచో లేదా ఫోన్ ద్వారా సంప్రదించో అభినందిస్తారు.30 కోట్లు రెమ్యునరేషన్ తో నయనతారకు షాక్ ఇచ్చిన హీరోయిన్, సౌత్ లో టాప్ ఆమేనా?ఆ క్రమంలోనే ఇటీవల అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన సినిమా డ్రాగన్. ఈసినిమా ఫిబ్రవరి 21న విడుదలై థియేటర్లలో రూ.100 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇప్పటికీ విజయవంతంగా నడుస్తున్న డ్రాగన్ సినిమాను రజినీకాంత్ చూశారు. సినిమా సూపర్ స్టార్‌కు బాగా నచ్చడంతో ఆ సినిమా దర్శకుడు అశ్వత్ మారిముత్తును తన ఇంటికి పిలిచి తన శుభాకాంక్షలు తెలిపారు రజినీకాంత్.రజినీని కలిసినప్పుడు, ఏమి అశ్వత్ ఇలా రాశావ్, ఫెంటాస్టిక్.. ఫెంటాస్టిక్ అని పొగిడి అభినందించారట. మంచి సినిమా తీయాలి, సినిమా చూసి రజినీ సార్ ఇంటికి పిలిచి అభినందించాలి. ఆయన మన సినిమా గురించి మాట్లాడాలి అనేది దర్శకుడు కావాలని కష్టపడి పనిచేసే ప్రతి అసిస్టెంట్ డైరెక్టర్ కల. నా కల నెరవేరిన రోజు ఇది అని ఎంతో సంతోషంగా చెప్పారు అశ్వత్.

## వెండితెర వెనుక చీకటి కోణాలు.. స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి అరెస్ట్



ఖరీదైన నగలు, విలాసవంతమైన జీవితం... వెండితెరపై మెరిసే నటీమణుల వెనుక చీకటి కోణాలు కూడా ఉంటాయని మరోసారి రుజువైంది. తాజాగా కన్నడ నటి రన్యా రావు అక్రమ బంగారం రవాణా కేసులో అరెస్టయ్యారు. ఆమె దుబాయ్ నుంచి అక్రమంగా తరలిస్తున్న 15 కేజీల బంగారాన్ని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు బెంగళూరు విమానాశ్రయంలో స్వాధీనం చేసుకున్నారు.రన్యా రావు తరచూ దుబాయ్ వెళ్లొస్తుండడంతో అధికారులు ఆమెపై నిఘా పెట్టారు. గత 15 రోజుల్లోనే ఆమె నాలుగుసార్లు దుబాయ్ నుంచి బెంగళూరుకు వచ్చినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే ఆమె అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆర్థిక నేరాల కోర్టులో హాజరుపర్చగా కోర్టు ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది."చైనాలో ఎంబీబీఎస్.. బొద్దింకలు, తేళ్ళు తిన్నా అంటున్న ప్రముఖ నటి "
రన్యా రావు తన దుస్తుల్లో బంగారు బిస్కెట్లను దాచి అక్రమంగా తరలిస్తున్నట్లు డీఆర్ఐ అధికారులు గుర్తించారు. ఆమెను ప్రశ్నించగా.. తాను డీజీపీ కుమార్తెనని చెప్పి పోలీసులకు ఫోన్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా కర్ణాటకకు చెందిన ఓ పోలీసు అధికారికి రన్యా బంధువు అని తెలుస్తోంది. దీంతో పోలీసు అధికారులతో రాన్యాకు సంబంధం చేస్తున్నారు.

## సింగర్ కల్పన సూసైడ్ అటెంప్ట్ లో బిగ్ ట్విస్ట్.. అసలు నిజాలు బయటపెట్టిన సింగర్ కూతురు



ప్రముఖ టాలీవుడ్ సింగర్ కల్పన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసిన విషయం తెలిసిందే. మంగళవారం ఆమెని తన ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన పోలీసులు ఆసుపత్రికి తరలించారు. వెంటిలేటర్‌పై ఆమెకి చికిత్స అందించారు. అయితే కల్పన సూసైడ్ అటెంప్ట్ చేసిందని అంతా భావించారు. నిద్ర మాత్రలు తీసుకుని ఆమె ఆత్మహత్యయత్నం చేసిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. చెన్నైలో ఉన్న ఆమె భర్త ప్రసాద్‌ని కూడా పిలిపించి విచారించారు. ఈ విచారణలో తెలిసిన నిజాలేంటనేది పోలీసులు వెల్లడించాల్సి ఉంది. సింగర్ కల్పన ఆత్మహత్య చేసుకోలేదు, హై డోస్ టాబ్లెట్లే కారణంః కల్పన కూతురు దయా ప్రసాద్ఇదిలా ఉంటే తాజాగా దీనిపై సింగర్ కల్పన కూతురు దయ ప్రసాద్ ప్రకర్ స్పందించింది. ఆమె ఆసుపత్రిలో తన తల్లిని పరామర్శించింది. దగ్గరుంచి చూసుకుంటుంది. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడింది. అసలు జరిగింది ఏంటో వెల్లడించింది. కల్పన ఆత్మహత్యయత్నం చేయలేదని ఆమె స్పష్టం చేసింది. తను ఇన్సోమియా పేషెంట్ కావడంతో డాక్టర్ల సూచనల మేరకు ఆమె కొన్ని టాబ్లెట్లు తీసుకుంటుంది. అయితే వాటి డోస్ పెరగడంతో, హై డోస్ కారణం వల్ల తన తల్లి అపస్మారక స్థితిలోకి వెళ్లిందన్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861